

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 21 విశాఖపట్నం, 24 అక్టోబరు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

విశాఖ సమాచారమ్

మంగళవారం 24-10-2023

విజయదశమి ప్రాముఖ్యత ఏమిటి?

విజయదశమి కేవలం విందు వినోదాలలోనో, పూజాపునస్కారాలలో మాత్రం ముగిసే పండుగ మాత్రమే కాదు. విజయదశమి అనే పేరు తలచుకోగానే ఒక ధైర్యం మనలో అవహిస్తుంది. ఇక విజయం మనదే అనే భావన కలుగుతుంది. మనలోని శక్తులన్నీ ఒక్కసారిగా చైతన్యవంతం అవుతాయి. అందుకే, విజయదశమి రోజున ఏ పని ప్రారంభించినా విజయమే కలుగుతుందంటారు మన పెద్దలు.

తొమ్మిది రోజుల నవరాత్రుల తరువాత వచ్చేది రోజు విజయదశమి. ఈ నవరాత్రులు, వాటి ఆశయం వచ్చే విజయదశమికి మన సంస్కృతిలో ఉన్న ప్రాముఖ్యత క్రమ సక్షిప్తంతో కలిసిన అశ్వయుజ దశమికి విజయ అనే సంకేతముంది. అందుకే దీనికి విజయదశమి అనే పేరు వచ్చింది. తిథి, వారం, తారాబలం, గ్రహబలం, ముహూర్తం మొదలైనవి చూడకూండా దసరా పండగ రోజు చేపట్టిన ఏ పనిలోనైనా విజయం తథ్యం. చతుర్వర్గ చింతామణి గ్రంథం ప్రకారం అశ్వయుజ శుక్ల దశమి నాడు నక్షత్రోదయ వేళన విజయం అని తెలిపింది. ఈ పవిత్ర సమయం సకల వాంఛితార్థ సాధకమైందని గురువాక్యం. మనిషి తనలోని కామ, క్రోధ, మద, మత్సర, మోహ, లోభ, స్వార్థ, అన్యాయ, అమానవత, అహంకార అనే పది దుర్గుణాలను ఈ నవరాత్రులలో అమ్మ వారి శరణుజొచ్చి తమలో ఉన్న దుర్గుణాలను తొలగించు కొనుటకు ఆధ్యాత్మికంగా ఉత్తమైన మార్గం ఈ శరన్నవరాత్రులు. దీనిని పది రోజులపాటు జరుపుకుంటారు. ముందు నవరాత్రులు దుర్గ పూజ ఉంటుంది.

దసరాతో ముగిసే ఈ నవ రాత్రి పండుగ అందరూ జరుపుకునే ఎంతో ప్రాముఖ్యమున్న సాంప్రదాయ పండుగ. ఇది అంతా కూడా అమ్మవారికి సంబంధించిన పండుగ. ఆంధ్రలో కనకదుర్గ అని, కర్ణాటకలో చాముండీ దేవి అని, బెంగాల్లో దుర్గ అని ఇలా వివిధ ప్రాంతాలలో వివిధ దేవతల గురించి దసరా పండుగ జరుపుతారు, కానీ ఇది ముఖ్యంగా దేవి లేదా ఆదిశక్తికి సంబంధించినది. నవరాత్రి చెడును, విశృంఖలత్వాన్ని నిర్మూలించడానికి, అలాగే జీవితంలో అన్ని అంశాల పట్ల, అంటే మన త్రేయస్సుకి దోహదపడే వస్తువులు, విషయాల పట్ల కూడా కృతజ్ఞత భావంతో ఉండటానికి సంబంధించినది. నవ రాత్రుల తొమ్మిది రోజులు మూడు ప్రాథమిక లక్షణాలైన తామస, రజస, సత్వ గుణాలకు అనుగుణంగా వర్గీకరించ బడ్డాయి. మొదటి మూడు రోజులు తామసికమైనవి, వాటికి ప్రతీకలు తీవ్రమైన దుర్గ, కాళి దేవతలు. తరువాతి మూడు రోజులు లక్ష్మికి సంబంధించినవి - కోమలమైనదే కానీ ధన, వస్తు, కనక, వాహనాలకు ఆధారమైన దేవి. ఆఖరి మూడు రోజులు సరస్వతి కోసం ఉద్దేశించబడినవి. అదే సత్వ గుణం. అది జ్ఞానం, జ్ఞానోదయానికి సంబంధించినది.

ఈ తామస, రజస, సత్వ గుణాలలో వేటిని ఎంత వృద్ధి చేసుకుంటున్నారో దానిని బట్టి మీ జీవితం ఒక నిర్దేశిత మార్గంలో వెళుతుంది. మీరు తామసంగా వ్యవహరిస్తే, మీరు ఒక విధంగా శక్తివంతంగా ఉంటారు. మీరు రజసంతో వ్యవహరిస్తే మరొక విధంగా ఉంటారు. మీరు సత్వగుణంతో వ్యవహరిస్తే, మీరు పూర్తిగా వేరే తరహాలో శక్తివంతులౌతారు. మీరు వీటన్నిటినీ అధిగమించి ముందుకు వెళితే, అది ఇక శక్తికి సంబంధించినది కాదు, అది ముక్తికి సంబంధించినది. నవ రాత్రుల తరువాత పదవది, అంటే ఆఖరుది విజయదశమి- అంటే మీరు ఈ మూడు గుణాలను జయించారని అర్థం. మీరు వాటిలో దేనికీ లొంగి పోకుండా, వాటిని దాటి వెళ్ళారు. మీరు వాటి అన్నిటిలోనూ పాల్గొన్నారు కానీ మీరు ఆ గుణాలను మీవిగా చేసుకోలేదు. మీరు వాటిని జయించారు. అదే విజయదశమి, జయం పొందిన రోజు.

మానవులలో స్ఫూర్తిని రగిలించి, వారి హృదయాల్లో నిద్రించిన కర్తవ్యదీక్షను తట్టిలేపే, విజయతీరానికి నడిపించదగే విజయదశమి పండుగ పరమార్థం. సరస్వతి, లక్ష్మి, దుర్గ, కాళి, లలిత, మహిషాసురమర్దినీ అనే ఏ పేరుతో పిలిచినా జగన్మాత మనకు విజయాన్ని అనుగ్రహిస్తుంది. మనిషిని మనీషిగా, పోరాట యోధుడిగా, కర్తవ్యదీక్షాపరుడిగా తీర్చిదిద్దుతుంది. ఆ తల్లి అనుగ్రహంతో మనం సాధించలేని విజయమంటూ ఏదీ ఉండదు. అందుకే విజయదశమి ఏ ఒక్క విజయానికో పరిమితమైన దశమి కాదు. అదొక అనంత విజయాల దశమి.

పాలపిట్టను చూస్తే పాపాలు తొలగిపోయి సిరిసంపదలు లభిస్తాయని ఇప్పటికీ ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే పాలపిట్ట సాధారణ రోజులు కనిపించినా కనిపించకపోయినా దసరా రోజు మాత్రం ప్రజలకు కచ్చితంగా దర్శనమిస్తుంది. అసలు పాలపిట్టను చూడటానికి కారణం ఓ కథ ఉందని పూర్వీకులు చెబుతుంటారు. పూర్వం పాండవులు జూదం ఆడి రాజ్యాన్ని కోల్పోయాక కురుపాండవుల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం అరణ్యవాసం, అజ్ఞాతవాసం కూడా ముగించుకుని తిరిగి వస్తుండగా వారికి దారిలో పాలపిట్ట కనిపించిందట. దీంతో వారు శుభం కలుగుతుందని నమ్మారట. అలా పాండవులు అరణ్యవాసం, అజ్ఞాతవాసం ముగిసిన రోజే విజయదశమి పండుగ. విజయదశమి రోజున పాలపిట్ట కనిపించటంతో ఇక తమకు అన్ని శుభాలు, విజయాలే కలుగుతాయని నమ్మారట.

ఈ క్రమంలోనే కురుక్షేత్ర యుద్ధం జరగడం.. పాండవులు విజయం సాధించటం జరిగింది. విజయదశమి రోజు పాలపిట్టను చూసినందుకు విజయం సిద్ధించిందనే కారణంతో ఆచారంగా దశమి రోజు పాలపిట్టను చూడడం సంప్రదాయంగా మారిందని చెబుతుంటారు. అలా విజయదశమి రోజున మనవాళ్లు అడవికి వెళ్లి పాలపిట్టను చూడడం అలవాటుగా చేసుకున్నారట. అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే సంప్రదాయం కొనసాగడం గమనార్హం. కాగా పాలపిట్ట నీలం రంగులో ఉండి అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పురాణాల పరంగా ఇంతటి ప్రాధాన్యత ఉన్న పాలపిట్టను తెలంగాణ రాష్ట్ర పక్షిగా కూడా గౌరవం ఇచ్చారు. కేవలం తెలంగాణే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, బిహార్, బీహార్ రాష్ట్రాలకు కూడా పాలపిట్ట రాష్ట్ర పక్షిగా ఉండటం విశేషం. ఒక ప్రస్తుతం పక్షులు కరువయ్యాయని చెప్పుకోవచ్చు. ఎక్కువగా పల్లెల్లో కూడా పక్షులు అంతంత మాత్రంగానే కనిపిస్తున్నాయి.

ప్రకృతి నియమాలను అనుసరించి శరత్కాలం సంధికాలం. ఈ కాలం ప్రజలకు ఆనారోగ్యాన్ని కలిగించి వారి ప్రాణాలను సంహరించే శక్తి కలిగి ఉంటుంది. ఈ బాధలకు లోను కాకుండా ఉండటానికి జగన్మాతను వేడుకుంటూ చేసే అర్చనా విధానమే నవరాత్రి వ్రతం. ఎప్పుడైతే శారీరక శక్తి విశేషంగా ఉంటుందో అప్పుడు మానసిక శక్తి జాగృతమవుతుంది. ఇలా జాగృతమైన మానసిక శక్తి అర్చనాది ఉపాసనల ద్వారా మరింత ఉన్నత స్థితిని పొంది, ఆధ్యాత్మికశక్తిగా మారుతుంది. అంతిమంగా సాధకుడు శక్తిమంతుడవుతాడు.

మహిషాసుర మర్దిని

శరన్నవారాత్రులలో తొమ్మిదవ రోజు అనగా నవమిరోజు మహార్ఘపమిగా జరుపుకుంటారు. ఆ రోజున అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరిస్తారు. దేవి అవతారంలో ఆయుధ్ర రూపం మహిషాసురమర్దినీ దేవి. అశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ మహిషాసుర మర్దినీ దేవిగా అవతరించి దుష్టశిక్షణ, శిష్ట రక్షణ గావించింది. సింహ వాహనాన్ని అధిష్ఠించి ఆయుధాలను ధరించిన అమ్మ సకల దేవతల అంశాలతో మహాశక్తి రూపంలో ఈ రోజున దర్శనమిస్తుంది. మహిషాసురడనే రాక్షసుడిని సంహరించిన అమ్మను మహిషాసుర మర్దినీ దేవిగా పూజిస్తే, సకల దేవతలను పూజించిన ఫలితం దక్కుతుంది. చండీ సప్తశతి హోమం చేయాలి.

'ఓం, ఐం, హ్రీం, క్లీం సర్వస్యమ్మోహాన్యై స్వాహా' అనే మంత్రాన్ని జపించాలి.

శ్రీ నూకంబిక ఆలయంలో ధర్మ ప్రచార వారోత్సవాలను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానం లో శరన్నవరాత్రుల ఉత్సవాలు లో భాగంగా సోమవారం బాలాలయంలో అమ్మవారి పంచలోహ విగ్రహానికి రాష్ట్ర పరిక్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ పంచామృతాలు,పసుపు, కుంకుమ,గంధం, విబూది, పంచదార, కొబ్బరినీళ్ళ తో అభిషేకాలు చేశారు.ధర్మ ప్రచార వారోత్సవాలను మంత్రి అమర్నాథ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాలలో భాగం గా మన నూకాలమ్మ దేవాలయం లో కూడా వారం రోజులపాటు హరికథ, పారాయణం, భజన సంకీర్తన, భరతనాట్యాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలు నిర్వహిస్తారని తెలియజేసారు. అనంతరం శ్రీ నూకాంబిక అమ్మవారి ధర్మకర్తలమండలి సూతన కార్యాలయాన్ని ప్రారంభించి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తలకు అభినందనలు తెలియజేసారు. మంత్రి కు దేవస్థాన చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి పూజల అనంతరం ఘనంగా సత్కరించారు.దసరా నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాదం కి విరాళాలు ఇచ్చిన దాతలు కర్రి సూర్యనారాయణ రమా జ్యోతి, లక్ష్మీ షాపింగ్ మాల్, దంపతులు సమక్షంలో అన్నసమారాధన ను దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బందారు ప్రసాద్, వైస్సార్సీపీ పార్టీ శ్రేణులు దంతులూరి దిలీప్ కుమార్, బొడ్డేడ ప్రసాద్, దాడి జయప్రీ, మందపాటి జానకిరామరాజు, గొర్లి సూరిబాబు, కలగా గున్నయ్య నాయుడు, జాజుల రమేష్,కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు,బొడ్డేడ శివ, దాడి నారాయణరావు, అళ్ల నాగేశ్వర్రావు, కె.ఎం. నాయుడు, సకలా గోవింద, నుదురుపాటి తాతాజి,ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, అడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లపల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటబల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, యనమంద్ర శ్రీనివాసు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వికాస సమితి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమునిపట్నం మండలం సింగన్న బంద గ్రామ పంచాయతీ డొకరోపేట గ్రామం రామాలయం లో గ్రామ వికాస సమితి విశాఖపట్నం జిల్లా వారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి శరన్న నవరాత్రు లో బాగంగా ఉదయం 7.00 గంటల నుండి కుంకుమ పూజా (అర్చన) కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా గ్రామ వికాస సమితి విశాఖ జిల్లా ప్రముఖ్ ఆధ్యాత్మిక వేత్త శ్రీ గాడు వెంకటప్పుడు విచ్చేసి ఈ పూజా కార్యక్రమం లో పాల్గున్నారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాటడుతూ అను నిత్యం ప్రజలు భక్తిభావం కలిగి గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలని ప్రోత్సాహించి మన హిందూ సాంప్రదాయలని పద్ధతులని కాపాడు కోవలసిన భాధ్యత ఎంతైనా మన పై ఉంది అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ గాడు వెంకటనారాయణ ,గ్రామ వికాస సమితి సింగన్న బంద ప్రముఖ్ శ్రీ సురల వెంకట్రావు గ్రామ వికాస సమితి సభ్యులు శ్రీ కరుబుక్క ఈశ్వర రావు ,కాళ్ళ సన్నిబాబు కారు ప్రసాద్ అక్రమాన్ని అప్పల నాయుడు, గ్రామ వికాస సమితి ప్రత్యేక ఆహ్వా నితులు గాడు తాతినాయుడు, నీలాపు సూర్య నారాయణ , గాడు వెంకట్రావు ,సురల సత్యనారాయణ కనకల అదినారాయణ , గ్రామ పెద్దలు మరియు అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

హెచ్‌సీఎల్ క్రీడాకారుల క్రికెట్ టోర్నమెంట్

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): దశరా పండుగ సందర్భంగా చిట్టివలస జెడ్పీ హై స్కూల్ గ్రౌండ్ లో హెచ్‌సీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిధులుగా వెంపాడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు వెంపాడ శ్రీనివాసరెడ్డి ఎల్‌జపీ తిరుపతి రావు విచ్చేశారు వెంపాడ, తిరుపతి రావు మాట్లాడుతు యువతకు క్రీడలు వలన మంచి ఆరోగ్యం మనకు ప్రాణంతత కలుగుతుంది అని మరళ పండుగ సమయంలో అందరు కుటుంబ సభ్యులతో ఆనందం పొందుతారు కాని హెచ్‌సీఎల్ క్రీడాకారులు మాత్రం క్రీడను స్ఫూర్తిగా తీసుకుని క్రీడలు ఆడుతుంటే మన ఏరియాకి గర్వంగా ఉంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెచ్‌సీఎల్ క్రీడాకారులు ప్రతాప్, శాంత, అక్కరమాని లోవరాజు, కిషోర్, హరి, రాఖి, దర్శతేజ, సోమశేఖర్, చోను మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై జరిగిన దాడికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు పై జరిగినటువంటి అక్రమ అరెస్టు మరియు రిమాండ్ కు తరలించిన విధానాన్ని వ్యతిరేకిస్తూ వారి ఆరోగ్యం బాగుండాలని ఆయనపై పెట్టిన తప్పుడు కేసు కొట్టేసి పూర్తిగా నిర్దోషిగా బయటకు రావాలనే ఉద్దేశంతో శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం ఉత్తరాంధ్రకు చెందినటువంటి బీసీ కులానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రామకృష్ణల బృందం సైకిల్ యాత్ర చేపట్టి శ్రీకాకుళం నుండి కుప్పం మీదుగా తిరుపతికి వెళ్లడానికి సంకల్పించి సైకిళ్లకు జెండాలు కట్టుకొని యాత్ర కొనసాగిస్తున్న సందర్భంలో వారి యాత్ర పుంగనూరు చేరుకోగా వారిని అత్యంత దారుణంగా అవమానించి వారి సైకిల్ లకు ఉన్న జెండాలను తీయించి వారితో బలవంతంగా వారు చేసుకున్న తెలుగుదేశం పార్టీ పసుపు రంగు బనీన్లను విప్పించి పుంగనూరు కు చెందిన వైసీపీ గూండా నా కొడుకులు చేసినటువంటి దుశ్చర్యకు నిరసిస్తూ వారు చేసిన దుస్థితిని ఖండిస్తూ రాష్ట్ర శాంతిభద్రతల విషయంగా స్థానిక పుంగనూరు శాసనసభ్యులు అయినటువంటి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నైతిక బాధ్యత తీసుకొని దుశ్చర్యకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు చట్టరీత్యా తీసుకొని వారిని అరెస్టు చేసి అవమానించిన రామకృష్ణ మరియు తదితర సభ్యుల బృందానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని పత్రికా మరియు మీడియా ముఖంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు , నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దంతులూరి సిద్ధార్థ వర్మ ,మూడో డివిజన్ తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

దసరా పండుగ విశిష్టత!

అయి జగదంబ మదంబ కదంబవనప్రియవాసిని హాసరతే!
శిఖరిశిరోమణి తుంగ హిమాలయశృంగనిజాలయ మధ్యగతే!
మధుమధురే మధుమధురైకతభాపజిని శైకతభాపజిని రాసరతే!!
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే!!

దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. అశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి అశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతీదేవికి తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు సర్వసాధారణం. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు.

బొమ్మల కొలువు పెట్టడం ఒక ఆనవాయితీ. ఆలయాలలో అమ్మవారికి ఒక్కోరోజు ఒక్కో అలంకారం చేస్తారు. పదవరోజు దసరా పండుగ 'విజయదశమి' జరుపుకోవడం జరుగుతుంది. తెలుగు వారు దసరాని పది రోజులు జరుపుకుంటారు. ముందు నవరాత్రులు దుర్గ పూజ ఉంటుంది. తెలంగాణాలో ఈ తొమ్మిది రోజులు అమావాస్య నుంచి నవమి వరకు బతుకమ్మ ఆడుతారు. తెలంగాణా పల్లెల్లో ప్రతి అమావాస్యకి స్త్రీలు పట్టు పీతాంబరాలు ధరించడం ఆనవాయితీ.

విజయ దశమి 'దసర' చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను విజయదశమి అని

పిలుస్తారు. దీనిని పది రోజుల పాటు జరుపుకుంటారు. ముందు నవరాత్రులు దుర్గ పూజ ఉంటుంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణునిపై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు.

ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయటం ఆచారం. జగన్మాత అయిన దుర్గా దేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి విజయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో పండగ జరుపుకున్నారు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితుడైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది.

శివుని తేజము ముఖముగా విష్ణు తేజము బాహువులుగా బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన యుద్ధాన్ని చేసింది. మహిషాసురుని తరపున యుద్ధానికి వచ్చిన ఉద్రదుడు, మహిషానుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో తలపడినది.

ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమా శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిష రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము దసరా పర్వదినంగా పిలవబడింది, అదే విజయదశమి.

పంచాంగం

మంగళవారం 24-10-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం శరదృతువు
ఆశ్వయుజ మాసం

తిథి : శు. దశమి ప. 12.52
నక్షత్రం : ధనిష్ట ప. 02.03 తదుపరి శ్రవణం
వర్జ్యం : రా. 08.46 ల 10.16

పట్టణంలో గవరపాలెం కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దశమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనకాపల్లి గవరపాలెం శతకంపట్టు వద్ద వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని సోమవారం రాష్ట్ర పరిక్రమల ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన మంత్రి అమర్నాథ్ కు ఆలయం నిర్వహకులు పీవి రమణ కాంత్రేసుల నాయుడు ఆలయ సాంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అమర్నాథ్ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం నాయుడు, రమణ మంత్రి అమర్నాథ్ను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని జ్ఞాపిక అందజేశారు. ఆయనతోపాటు జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ చైర్మన్ దంతలూరి దిలీప్ కుమార్, అనకాపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరి ఆలయ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గవరపాలెం పరమేశ్వరి పార్కు సమీపంలో శతకళ్ల ఫ్రెండ్స్ మహిషాసుర మర్దిని రూపంలో ఏర్పాటు చేస్తున్న భారీ విగ్రహన్నిమంత్రి అమర్నాథ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు పీలా రాముడు, కాంత్రేసుల అప్పలనాయుడు మంత్రికి పండితుల వేదమంత్రాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి పూజలు నిర్వహించి నక్షత్ర హారతులు అమ్మవారికి ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, పార్టీ నాయకులు దిలీప్ కుమార్ , జానకిరామరాజు, వేగి త్రివాణ, కేపం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 21 విశాఖపట్నం, 24 అక్టోబరు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

చెన్నై టూ సింగపూర్.. వయా వైజాగ్!

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జ్యువెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్, సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నం ఇక విహార ప్రపంచానికి కూడా సరికొత్త డెస్టినేగా అవతరించబోతోంది. అద్భుత అందాలతో పులకరింపచేసే విశాఖ నగరం మీదుగా క్రూయిజ్‌లను నడిపేందుకు అత్యంత విలాసవంతమైన క్రూయిజ్ షిప్పుల సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. ముల్తీ కాలను మైమరిపించే అందాలు ఉన్న విశాఖ నుంచి ప్రపంచంలోని పలు నగరాలకు క్రూయిజ్‌లను నడిపేందుకు ప్రపంచ ప్రఖ్యాత క్రూయిజ్ సంస్థ లిట్టోరల్ క్రూయిజ్స్ ఆసక్తిగా ఉంది. కేవలం ఆసక్తి మాత్రమే కాదు ఆ దిశగా కార్యాచరణలోకి కూడా దిగేసింది. ఇటీవలే అద్భుతమైన "స్టేట్ ఆఫ్ ది ఆర్ట్"తో విశాఖలో నిర్మించిన అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ మీదుగా డిసెంబర్ నుంచే తొలి సర్వీస్ ప్రారంభించేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది లిట్టోరల్ క్రూయిజ్ సంస్థ.

లిట్టోరల్ క్రూయిజ్స్ మొదట చెన్నై నుంచి సింగపూర్‌కు విలాసవంతమైన క్రూయిజ్ సేవలు అందించేందుకు సిద్ధమైంది. తొలి సర్వీసు నడిపేందుకు ప్రణాళికలు కూడా సిద్ధం చేసిన లిట్టోరల్ తాజాగా ఆ రూట్‌ను మార్పు చేసుకుని మరింత ఎనర్జిటిక్‌గా ముందుకు వస్తోంది. ఆ కొత్త రూట్ మన విశాఖ మీదుగా వెళ్లాలని నిర్ణయించుకోవడం. దీనికి తోడు భారత్, శ్రీలంక, మాల్దీవుల్లో పర్యటించే విధంగా ప్రారంభం కానున్న మరో క్రూయిజ్ సర్వీస్ కూడా ఆ రూట్‌లో విశాఖను కూడా కలపాలని నిర్ణయించడం విశేషం. ఆయా టూరిస్ట్ క్రూయిజ్ షిప్ ప్రతినిధులు విశాఖపట్నం పోర్టు అథారిటీ అధికారులతో పాటు కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర పర్యాటక శాఖతో సంప్రదింపులు జరిపి ఒప్పందాలు కూడా కుదుర్చుకోవడం విశేషం. ఆయా క్రూయిజ్‌ల విహారానికి అవసరమైన అనుమతులు కూడా ఇచ్చేందుకు వైజాగ్ పోర్టు అంగీకారం తెలిపింది. అతి త్వరలోనే ప్రారంభం కానున్న ఈ సర్వీసుల వివరాల్ని వెల్లడించేందుకు చెన్నైకి చెందిన లిట్టోరల్ క్రూయిజ్ సంస్థ సన్నద్ధమవుతోంది.

గ్లోబల్ మారిటైమ్ ఇండియా సమ్మిట్-2023లో ఒప్పందం :

ముంబైలో ఈనెల 17 నుంచి 19 వరకు గ్లోబల్ మారిటైమ్ ఇండియా సమ్మిట్ జిఎంఐఎస్ 2023 జరిగింది. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమ్మిట్‌లో పలు ఒప్పందాలు జరిగాయి. ఈ సమ్మిట్‌లో పాల్గొన్న లిట్టోరల్ క్రూయిజెస్ లిమిటెడ్ ప్రమోటర్ రాజా వైజాగ్‌తో పాటు చెన్నైకి చెందిన వోక్ పోర్టు అథారిటీ, ట్యూటీకోరిన్ పోర్టులతో పరస్పర అంగీకార ఒప్పందంపై సంతకాలు కూడా చేశారు. పీటి ప్రకారం చెన్నై కేంద్రంగా విశాఖ మీదుగా రెండు క్రూయిజ్‌లు నడపాలని నిర్ణయం తీసుకున్నారు. వాటిలో ఒకటి చెన్నై టూ సింగపూర్ వయా వైజాగ్. విశాఖలో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, విశాఖ పోర్టు అథారిటీ ఇటీవలే సంయుక్తంగా నిర్మించిన ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినలను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈ ఏడాది సెప్టెంబర్ 2న ప్రారంభించారు. ఆ అధునాతన టెర్మినల్ అందుబాటులోకి రావడంతో విశాఖ అంతర్జాతీయ డెస్టినేషన్‌గా మారింది. క్రూయిజ్‌లో విహరించేవారికి

(మిగతా 7లో)

ఇంద్రకీలాద్రిపై రాజేశ్వరి దేవిగా దుర్గమ్మ

దేశ వ్యాప్తంగా జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. దుర్గాదేవిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తి శ్రద్ధలతో, నియమ నిష్ఠలతో తొమ్మిది రోజులుగా భక్తులు కొలుస్తున్నారు. ప్రముఖ క్షేత్రాల్లో కొలువైన అమ్మవారు తొమ్మిది రోజులు తొమ్మిది అమ్మవారి రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చి కనువిందు కలిగించారు. కనకదుర్గాదేవి కొలువైన ప్రముఖ క్షేత్రం ఇంద్రకీలాద్రిలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని 10 రూపాల్లో అలంకరించారు. శరన్నవరాత్రుల్లో చివరి రోజున దుర్గాదేవి రెండు అలంకారాల్లో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఇంద్రకీలాద్రిపై సోమవారం మధ్యాహ్నం సకల లోకాలకు అరాధ్యదేవత రాజరాజేశ్వరి దేవిగా దుర్గమ్మ దర్శనం ఇచ్చింది. ఇది దుర్గాదేవి చివరి అలంకారం.

పురాణాల ప్రకారం : శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమస్త విశ్వానికీ మహారాజ్ఞి. సృష్టి, స్థితి, లయకారులైన త్రిమూర్తులు, సమస్త లోకానికీ పాలకులు అయితే ఈ త్రిమూర్తులను పాలించే దేవత రాజ రాజేశ్వరిగా పేర్కొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గమ్మ రాజ రాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. రాజరాజేశ్వరీదేవి భువన బ్రహ్మాండాలకు అరాధ్య దేవత. మహా త్రిపుర సుందరిగా పూజలు అందుకుంది. 'అపరాజితాదేవి'గా భక్తులు ఆరాధిస్తారు. పరమేశ్వరుడి అంకం ఆసనంగా, ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను భక్తులకు అనుగ్రహిస్తుందీ తల్లి.

యోగమూర్తిగా : మాయామోహత మానవ చైతన్యాన్ని ఉద్దీపనం చేస్తుంది. అనంత శక్తి స్వరూపమైన శ్రీ చక్రానికి రాజేశ్వరి దేవి అధిష్ఠాన దేవత.

తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని

(మిగతా 7లో)

రైల్వే ప్రయాణికులకు అలెర్ట్ !! విశాఖ-రాయగడ మధ్య రైళ్లు రద్దు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాయగడ-విజయనగరం రైల్వేస్టేషన్ల మధ్య రెన్నోవేషన్ (పునరుద్ధరణ) పనులు జరుగుతున్న కారణంగా కొన్ని రైళ్లు రద్దు చేసినట్లు వాల్తేరు రైల్వే సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న విశాఖ-రాయగడ-పాసింజర్, 27న రాయగడ-విశాఖ ప్యాసింజర్, విశాఖ-కోరాపుట్-విశాఖ ప్యాసింజర్, విశాఖ-కోరాపుట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

4 రైళ్లు రద్దు: విశాఖ-రాయగడ-పాసింజర్ (అక్టోబర్ 26న రద్దు)
రాయగడ-విశాఖ ప్యాసింజర్ (అక్టోబర్ 27న రద్దు)
విశాఖ-కోరాపుట్-విశాఖ ప్యాసింజర్ (అక్టోబర్ 27న రద్దు)
విశాఖ-కోరాపుట్ ఎక్స్‌ప్రెస్ (అక్టోబర్ 27న రద్దు).

బదిలీల కలకలం

శ్రీకాకుళం: ప్రభుత్వ విభాగాల్లోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను(ఎస్‌డీసీ) స్థానచలనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పలువురు అధికారులు బదిలీ కానుండగా మరికొందరు జిల్లాకు రానున్నారు.

శ్రీకాకుళం జిల్లా పరిషత్ సీఈవోగా ఎం.అప్పారావు నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం విజయనగరం జిల్లా చీపురుపల్లి ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్నారు.

కొవ్వాడ యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బి.పద్మావతి నియమితులయ్యారు. ప్రస్తుతం అక్కడ విధులు నిర్వహిస్తున్న పి.మురళీకృష్ణ అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీ అయ్యారు.

విజయనగరంలో కేఆర్‌ఆర్సీ ఎస్‌డీసీ ఆర్వీ సూర్య నారాయణ శ్రీకాకుళం కేఆర్‌ఆర్సీ విభాగానికి నియమితులయ్యారు. ప్రస్తుత ఎస్‌డీసీ ఎం.సుమబాల విజయనగరం కేఆర్‌ఆర్సీకి బదిలీ అయ్యారు.

పలాస ఆర్డీవో టి.సీతారామమూర్తిని విశాఖపట్నం భూసేకరణ విభాగానికి ఎస్‌డీసీగా బదిలీ చేశారు.

శ్రీకాకుళం ఎఫ్ఎస్‌వో టి.నవరత్నమ్మ మంగళగిరి భూసేకరణ విభాగానికి బదిలీ కాగా, ఆమె స్థానంలో కేజీ వేణు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి ఆదేశాలను జారీచేశారు.

మహిషాసురమర్ధిని అవతారంలో రాజశ్యామల అమ్మవారు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ శ్రీ శారదాపీఠంలో రాజశ్యామలా అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. రాజశ్యామల అమ్మవారు సోమవారం మహిషాసురమర్ధిని అవతారంలో దర్శనమిచ్చారు. ద్వాదశ భుజాలతో రాక్షస సంహారం చేస్తున్నట్లు అమ్మవారి అలంకరణను తీర్చిదిద్దారు. తమిళనాడుకు చెందిన అలంకార భట్టర్లు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు. మహిషాసురమర్ధిని అవతారంలో దర్శనమిచ్చిన రాజశ్యామల మాతకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు హారతులిచ్చారు. అనంతరం పీఠం అధిష్ఠాన దైవం రాజశ్యామల అమ్మవారి నిజరూపానికి పంచామృతాలతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. అంతకుముందు పీఠ ప్రాంగణంలోని దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. అలాగే శమీ వృక్షం చుట్టూ ప్రదక్షిణ చేసారు. రామాయణ వైశిష్ట్యాన్ని టీటీడీ పండితులు డాక్టర్ ధూళిపాళ ప్రభాకర కృష్ణమూర్తి ప్రవచనం ద్వారా వివరించారు. హనుమంతుని జన్మ వృత్తాంతంపై ప్రవచనం సాగింది. వాల్మీకి రామాయణం ఆధారంగా ఆయన ప్రవచనమిచ్చారు. భక్తిశ్రద్ధలతో శ్రీచక్ర నవావరణార్చన, దేవీ భాగవత పారాయణ నిర్వహించారు. సీనియర్ సినీ నటులు, మాజీ ఎంపీ మురళీమోహన్ విశాఖ శారదాపీఠాన్ని సందర్శించి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు. స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. మంగళవారం నిర్వహించే విజయదశమి వేడుకలతో శరన్నవరాత్రి మహోత్సవాలు పూర్తవుతాయి.

క్రికెట్ దిగ్గజం బిషన్ సింగ్ బేడీ ఇకలేరు



దిల్లీ: భారత క్రికెట్ దిగ్గజం బిషన్ సింగ్ బేడీ (77) ఇక లేరు. భారత జట్టు మాజీ కెప్టెన్ తన ఎడమ చేతి బౌలింగ్‌తో భారతకు ఎన్నో చిరస్మరణీయ క్షణాలను అందించారు. ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. బిషన్‌సింగ్ బేడీ భారత్ తరపున 1966 నుంచి 1979 వరకు ఆడారు. 67 టెస్టుల్లో 266 వికెట్లు తీశారు. బిషన్ సింగ్ బేడీ 22 మ్యాచ్‌లకు కెప్టెన్‌గానూ వ్యవహరించారు. 10 వన్డేల్లో ఆడి 7 వికెట్లు తీశారు. అప్పట్లో భారత్ నుంచి అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకరిగా ప్రసిద్ధిగాంచారు. స్పిన్ బౌలింగ్ విల్యూషన్ రూపశిల్పులలో ఒకరిగా క్రికెట్‌లో తనదైన ముద్ర వేశారు. ఎరపల్లి ప్రసన్న, బీఎస్ చంద్రశేఖర్, ఎస్. వెంకట రాఘవన్‌లతో కలిసి భారత్ తొలి వన్డే విజయంలో కీలక పాత్ర పోషించారు. క్రీడారంగంలో ఆయన సేవల్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 1970లో ఆయన్ను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

(మిగతా 7లో)

దసరా - ఖగోళ విశేషం

"తూర్పున సింహరాశి ఉదయించే రోజుల్లో మహిషతారలు ఆకాశ మధ్యమంలో రెండు కొమ్ములై తూర్పు దిక్కుకు చాచుకొని ఉన్నట్లుగా దర్శంగా ఉంటాయి. అదే మహిషాసురుడి యుద్ధ సన్నద్ధత. క్రమేపీ రోజు రోజుకూ సింహం, కన్య ఆకాశంలోకి ఎగబ్రాకుతుంటే మహిషతారలు పశ్చిమానికి వాలిపోవడం ఆరంభిస్తాయి. పది రోజులకు సింహ, కన్యారాశులు బాగా పైకి వస్తాయి. సూర్యుడు సింహం నుండి కన్యలో చేరుతాడు. మహిషతారలు వాలిపోతాయి. అదే జగన్మాత మహిషాసురుల యుద్ధం. మహిషుడి మరణం దుర్గామాత విజయం- దసరా రోజుల సంకేతం!

ఇది ఖగోళంలో జరిగిన నక్షత్ర సముదాయాల గతులను గుర్తు పెట్టుకోవడం కూడా తెలియజేస్తుంది. ఖగోళంలో జరిగే ఇలాంటి 'గ్రహగతుల విజ్ఞానం' మన పండుగలకు అనుసంధానం చేసి ఆ సంఘటన గుర్తుపెట్టుకొనేటట్లు మన పూర్వీకులు చేశారు.

ఆకాశంలో రోహిణి నక్షత్రాలను మరో రెండు నక్షత్రాలతో కలిపి వృషభ శిరస్సుగా చిత్రిస్తారు మన జ్యోతిషకర్తలు. ఇదే వృషభ శిరస్సును మహిషుని శిరస్సుగా వర్ణించారు కొందరు ఋషులు. వృషభం అనగా ఎద్దు. మహిషం అనగా దున్నపోతు. మహిషాసురుడే ఆ దున్నపోతు. ఆకాశంలో సింహరాశి, కన్యారాశి అనే నక్షత్రాల గుంపులున్నాయని మనకు తెలుసు. ఆ సింహరాశియే అమ్మవారి సింహం. ఆ తదుపరి ఉదయించే కన్యారాశియే శ్రీ దుర్గామాత.

చంద్రబాబు లేఖతో వైసీపీ నేతల్లో అలజడి

ఆంధ్ర ప్రదేశ్‌లోని అధికార పార్టీలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. తెలుగు దేశం అధినేత చంద్రబాబు నాయుడి లేఖలో వైసీపీని అంతగా కలవర పెట్టే అంశాలు ఏమి ఉన్నాయి? అధికార పార్టీ, సీఎం జగన్ ఫ్యామిలికి చెందిన పత్రిక సాక్షిలో చంద్రబాబు లేఖపై స్పందించిన తీరు వైసీపీ నాయకులనే షాక్‌కు గురి చేస్తోంది. ఇది అంతా చూస్తుంటే చంద్రబాబు లేఖ కంటే తమ ప్రచారమే ఆయనకు మరింత మేలు చేసి పెట్టేదిలా ఉంది అని ఒక సీనియర్ నేత వ్యాఖ్యానించారు. చంద్రబాబు పేరిట విడుదల అయిన లేఖలో ఏదైనా తప్పు ఉంది అంటే, స్నేహ బ్లాక్, రాజమహేంద్రవరం జైలు నుంచి అనేది తప్ప మిగిలిన అంశాలు అన్ని రొటీన్ రాజకీయ అంశాలే. అధికారికంగా జైలు నుంచి లేఖ విడుదల చేయాలంటే దానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ పార్టీ నాయకులు విడుదల చేసిన లేఖకు జైలు నుంచి అని ప్రస్తావించటంతో జైలు అధికారులు కూడా వెంటనే రంగంలోకి దిగి ఒక ప్రకటన విడుదల చేశారు.

చంద్రబాబు లేఖ వ్యవహారంపై వివరణ : ఏపీ డీజీపీ కీలక వ్యాఖ్యలు

రాజమండ్రి సెంట్రల్ జైల్లో నుంచి టీడీపీ



అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేశారని చెప్తున్న లేఖపై విచారణ జరుపుతున్నామని ఆంధ్రప్రదేశ్ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు లేఖ వ్యవహారం, జైల్లో భద్రతపై ఆయన అనంతపురంలో మీడియాతో మాట్లాడారు. జైలు నుంచి ఎటువంటి లేఖ బయటకు వెళ్లలేదని జైలు అధికారులు చెప్తున్నారని రాజేంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. విచారణ జరిపిన తర్వాత ఈ వ్యవహారంలో చర్యలుంటాయని అన్నారు. జైల్లో చంద్రబాబుకు పూర్తి భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు భద్రత కోసం జైల్లో అదనపు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ చంద్రబాబు నాయుడు జైలు నుంచి రాసిన లేఖపై వివాదం నెలకొన్న నేపథ్యంలో ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

చంద్రబాబుతో నారా లోకేశ్, బ్రాహ్మణి ములాఖత్ :

ఇదిలా ఉండగా చంద్రబాబు నాయుడుతో సోమవారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో నారా లోకేష్, బ్రాహ్మణి చంద్రబాబుతో ములాఖత్ అయ్యారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని వారు అడిగి తెలుసుకున్నారు. జనసేన-టీడీపీ ఉమ్మడి కార్యచరణ భేటీపై బాబుతో లోకేష్ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. టీడీపీ, జనసేన పార్టీల సమన్వయ కమిటీ తొలి సమావేశం సోమవారం రాజమండ్రిలో మధ్యాహ్నం 3 గం.లకు జరగనుంది. ఈ సమావేశానికి టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, ఇరు పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరుకానున్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని నారా లోకేశ్, బ్రాహ్మణితో ములాఖత్ సందర్భంగా చంద్రబాబు కోరారని టీడీపీ నేత చినరాజప్ప మీడియాకు

(మిగతా 7లో)

మెడికేటెడ్ పాలు తాగితే.. ప్రశాంతంగా నిద్రపడుతుంది..!

ఈ రోజుల్లో నిద్రలేమి పెద్ద సమస్యగా మారింది. ఉద్యోగం.. పనులు.. మానసిక ఇబ్బందులు, ఒత్తిడి కారణంగా చాలామంది సరిగ్గా నిద్రపట్టక సమస్య ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే.. రాత్రుళ్లు సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చూసుకుంటూ యంగ్ జనరేషన్ నిద్ర పాడుచేసుకుంటున్నారు. రోజంతా టీ, కాఫీ తాగే వారు, ఆల్కహాల్, స్మోకింగ్ అలవాటున్న వ్యక్తులు కూడా హాయిగా నిద్ర పోలేకపోతున్నారు. నిద్రలేమిని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. నిద్రలేమితో బాధపడేవాళ్లలో ఆత్మవిశ్వాసం లోపించడం, డిప్రెషన్, ఆందోళన, కోపం, అతిగా తినడం, గందరగోళం.. వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. దీర్ఘకాలికంగా నిద్రలేమితో బాధపడేవారు స్థూలకాయం బారిన పడే ప్రమాదం ఉంది. దీర్ఘకాలిక నిద్రలేమి వల్ల హైబీపీ, టైప్-2 డయాబెటిస్, గుండెజబ్బులు, పక్షవాతం, మూర్ఛ వంటి తీవ్ర సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. నిద్రలేమి కారణంగా రోగనిరోధక వ్యవస్థ బలహీనమై రకరకాల ఇన్ఫెక్షన్లూ సోకుతాయి. నిద్రలేమి సమస్యతో బాధపడేవారు.. లైఫ్‌స్టైల్‌లో మార్పులు చేసుకుని, డైట్‌లో కొన్ని యాడ్ చేసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

రాత్రి నిద్రపట్టకపోతే.. మెడికేటెడ్ పాలు ఔషధంలా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. మెడికేటెడ్ పాలు తయారు చేయడానికి 1 గ్లాసు పాలలో 1/4 టీస్పూన్ జాజికాయ పొడి, చిటికెడు పసుపు, చిటికెడు యాలకుల పొడి చేసుకోలవాలి. ఆ పాలను ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని ఫిల్టర్ చేసి నిద్రపోయే ముందు తాగితే నిద్ర బాగా పడుతుంది. ప్రతి రోజూ ఈ పాలు తాగితే.. నిద్రలేమి సమస్య పారిపోతుంది.

బాదం.. రాత్రి పడుకునే ముందు నానబెట్టిన బాదం తింటే హాయిగా నిద్రపడుతుందట. బాదంలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. మెగ్నీషియం కండరాలు రిలాక్స్ అవ్వడానికి సహాయపడుతుంది. దీంతో చక్కగా నిద్రపడుతుంది. బాదంలో ఉండే మెలటోనిన్ హార్మోన్ బాడీ క్లాక్ నియంత్రిస్తుంది. నిద్ర సమయం కాగానే.. మీ శరీరాన్ని నిద్రకు సిద్ధం చేస్తుంది. నిద్రకు సమయమైందని శరీరానికి సూచిస్తుంది. బాదంపప్పులో ట్రిప్టోఫాన్ కూడా ఉంటుంది, ఇది సహజమైన నిద్రను ప్రేరేపిస్తుంది.

అరటిపండు : అరటిపండులో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి కండరాలకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. అందుకే మీరు ఒత్తిడికి గురైనప్పుడల్లా అరటిపండు తినాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒత్తిడి కారణంగానూ నిద్రలేమి సమస్య వస్తుంది. అరటిపండ్లలోని విటమిన్ బీ6 మీ శరీరంలోని మెలటోనిన్ స్థాయిలను పెంచుతుంది, ఇది నిద్రను ప్రేరేపించడంలో మరింత సహాయపడుతుంది. అరటిపండులో కార్బ్ పుష్కలంగా ఉంటాయి, ఇది నిద్రకు మంచిదని నిపుణులు అంటారు.

చిలగడదుంప: చిలగడదుంపలోనూ పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మీరు ప్రశాంతంగా నిద్రపోవడానికి ఉపయోగపడతాయి. చిలగడ దుంపలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇది నిద్రలేమి సమస్యను నివారించడానికి బాగా ఉపయోగపడుతుంది. మీరు రాత్రి భోజనంలో చిలగడదుంపని తీసుకుంటే మంచిది. చిలగడ దుంపను ఉడకబెట్టడం, రుచికరమైన వంటలు చేసుకుని తింటే మీ నిద్రకు మంచిది.

వాల్ నట్స్ : మెదడుపై ప్రభావం చూపే ఆహార పదార్థాల్లో వాల్ నట్స్ ఒకటి. ఇందులో ఉండే మెలటోనిన్ హాయిగా నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. చెర్రీస్ కూడా నిద్ర బాగా పట్టడానికి ఉపయోగపడుతుంది. రాత్రి పడుకునే ముందు చెర్రీలను తింటే నిద్రాభంగం లేకుండా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

కంటి నిండా నిద్రపోవాలంటే ఓట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో ఉండే విటమిన్స్, మినరల్స్, అమినో యాసిడ్స్, మెలటోనిన్ మొదడును ప్రశాంతంగా ఉంచి నిద్ర బాగా పట్టేలా చేస్తుంది.

సెరోటోనిన్ ఆహారం తీసుకోండి.. మెలటోనిన్ ఉత్పత్తి చేయడానికి సెరోటోనిన్ చాలా కీలకం. చక్కని నిద్రకు మెలటోనిన్ హార్మన్ కీలక పాత్ర పోషిస్తుంది. సెరోటోనిన్ ఉన్న ఆహారం తీసుకుంటే నిద్ర బాగా పడుతుంది. ఇది మరీ ఎక్కువ తీసుకున్నా నిద్ర ఆటంకం కలుగుతుంది. ఓట్స్, నట్స్, గుడ్లు, టోఫూ, సాల్మన్ చేపలు తింటే సెరోటోనిన్ మన శరీరానికి అందుతుంది. అమినో యాసిడ్ ఉన్న ఆహారాలు.. సెరోటోనిన్ ఉత్పత్తికి ఉపయోగపడతాయి.

స్నానం చేయండి.. రోజంతా ఇంటా, బయటా పనితో శరీరం, మనసు అలసిపోతాయి. దీన్నుంచి బయటపడాలంటే గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే చాలు. శారీరకంగానే కాకుండా, మానసికంగానూ రిలీఫ్‌గా అనిపిస్తుంది. ఇది హాయిగా నిద్రపట్టేలా చేస్తుంది. ఒత్తిడిని దూరం చేయడానికి ప్రాణాయామం చేయడమూ మంచిదే.

ఈ ఆసనాలు ప్రాక్టిస్ చేయండి.. సమస్యకు చెక్ పెట్టడానికి.. యోగాసనాలు సమర్థవంతంగా పనిచేస్తాయని నిపుణులు అంటున్నారు. యోగాలో నిద్రలేమి సమస్యకు పరిష్కారం ఉంది. యోగాసనాలు ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో, పీనియల్ గ్రంథి పనితీరును మెరుగుపరచడంలో, జీవక్రియను మెరుగుపరచడంలో సమర్థవంతంగా పని చేస్తాయి. బాలాసనం, ఉత్తానాసనం, శవాసనం, భద్రాసనం వంటి ఆసనాలు ప్రాక్టిస్ చేస్తే నిద్రలేమి దూరం అవుతుంది.

ఎసెన్షియల్ ఆయిల్స్.. నిద్ర ప్రశాంతంగా పట్టడానికి ఎసెన్షియల్ ఆయిల్స్ హెల్ప్ అవుతాయి. నంపెంగ నూనె, ఫ్రాంకిన్‌సెన్స్, బెంజోన్ ఎస్సెన్షియల్, గంధంనూనె నిద్రలేమి సమస్యను దూరం చేస్తాయి. ఇవి వాసన చూసినా, స్నానం చేసే నీటిలో రెండు చుక్కలు వేసుకుని చేసినా, పడక గదిలో ఈ నూనెలు ఓ గిన్నెలో వేసి ఉంచితే.. నిద్ర చక్కగా పడుతుంది.

ఈ జాగ్రత్తలు తీసుకోండి.. రోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, నిద్రలేవడం చేస్తుండాలి. ఇలా చేస్తుండడం వల్ల హ్యాపీగా నిద్ర పోవచ్చు.

నిద్రకు ముందు కాఫీ, టీలు తాగకూడదు. ఇలా చేయడం వల్ల నిద్రభంగం కలగొచ్చు.

నిద్రపోయే ముందు ప్రశాంతమైన వాతావరణాన్ని క్రియేట్ చేసుకోండి.

కొంతమంది నిద్రపట్టడం లేదని ఆల్కహాల్ తీసుకుంటుంటారు. ఇలా చేయడం వల్ల అన్ని మరిచిపోయి నిద్రపోవచ్చని భావిస్తారు. కానీ, ఇలా చేయడం వల్ల సమస్య ఎక్కువ అవుతుందని తగ్గదు.

నిద్రపోయే ముందు ముఖ్యంగా త్వరగా జీర్ణం కానీ ఆహార పదార్థాలను తీసుకోకూడదు. దీనివల్ల జీర్ణ వ్యవస్థలో ఇబ్బందులు ఎదురవుతాయి. జీర్ణ సమస్యలు వస్తే రాత్రి మేల్కోవాల్సి వస్తుంది.

నిద్రపోయే ముందు ఫోన్లు వాడొద్దు. ఫోన్ నుంచి వచ్చే బ్లూ రేస్ మీ నిద్ర క్వాలిటీని దెబ్బతీస్తాయి.

పగటిపూట ఎక్కువసేపు నిద్రపోవద్దు.

ఉపవాసాలలో ఇవి తినండి

రాజ్‌గిరా అలు బోండా..

బంగాళదుంప స్టఫింగ్ కోసం, 3 మీడియం సైజ్ అలుగడ్డలు ఉడకబెట్టినవి, పావు టీ స్పూన్ నల్లమిరియాల పొడి, 8 నుండి 10 జీడిపప్పుల తరుగు, అల్లం, పచ్చిమిర్చి పేస్ట్, 2 టీస్పూన్ల ఎండుద్రాక్ష, అర టీస్పూన్ నిమ్మరం లేదా ఆంచూర్ పొడి, రాతి ఉప్పు.

పిండికోసం..

1 కప్పు ఉసిరి పిండి(రాజ్‌గిరి పిండి) సూపర్ మార్కెట్‌లో దొరుకుతుంది.

అరటీస్పూన్ జీలకర్ర, సరిపడా నీరు, ఉప్పు, ఫ్రై చేయడానికి సరిపడా నూనె.

తయారీ విధానం..

3 మీడియం బంగాళదుంపలు ఉడకబెట్టండి. బంగాళాదుంపలు వేడిగా ఉన్నప్పుడే పై తొక్క తీసి ఫోర్క్‌తో వాటిని మెత్తగా చేయాలి. ఇందులో అర టీస్పూన్ నల్ల మిరియాల పొడి, 8 నుండి 10 జీడిపప్పు, 2 టీ స్పూన్ల ఎండు ద్రాక్ష వేసి, ఉప్పు కూడా వేసి కలపండి. అరటీస్పూన్ యాలకుల పొడి, దానిమ్మ పొడి వేయండి. వీటిని బాగా కలపండి. ఈ పిండిని మీడియం సైజ్ బాల్స్ తయారు చేయండి. వాటి టిక్కీలా చేయండి.

పిండి కోసం

1 కప్పు ఉసిరిపిండి, అరటీస్పూన్ జీలకర్ర, ఉప్పు కలిపి కొద్ది కొద్దిగా నీరు పోస్తూ కలపండి. ఈ పిండిని జజ్జ పిండిలా కలపండి.

ఇప్పుడు కడాయిలో నూనె వేసి వేడి చేయండి. బంగాళదుంప మిశ్రమం తీసుకుని అది పిండిలో ముంచి నూనెలో వేయండి. మీడియం మంటపై కాసేపే వేయించండి. అలు బోండా గోల్డెన్ బ్రౌన్ రంగులోకి వచ్చే వరకూ వేయించండి. వీటిని కొబ్బరి చట్నీతో తింటే చాలా బావుంటాయి.

మఖానా రబ్రీ..

కావాల్సిన పదార్థాలు..

ఫుల్ క్రీమ్ మిల్క్ -3 కప్పులు, కేసర్ కొద్దిగా, చక్కెర 4 టేబుల్ స్పూన్లు, బాదం పప్పులు 8 నుంచి 10, పిస్తాపప్పులు 5 నుంచి 6, ఎండు ద్రాక్ష 5 నుంచి 6, యాలకుల పొడి అరటీస్పూన్, మఖానా 2 కప్పులు.

తయారీ విధానం

ఓ మందపాటి గిన్నెలో ఫుల్ క్రీమ్ పాలు తీసుకుని మరిగించాలి. అవి సగానికి అయ్యే వరకూ కలుపుతూ మరిగిస్తూనే ఉండాలి. ఆ తర్వాత పంచదార, కేసర్ వేయండి. బాగా కలపండి. దగ్గరికి రబ్డిలా అవ్వాలి. అప్పుడు మంటని ఆపేసి చల్లారనివ్వండి. తర్వాత డ్రై ఫ్రూట్స్ వేయండి. రబ్డి తయారైంది..

ఇప్పుడు మరో మందపాటి గిన్నె తీసుకుని అందులో 2 టీ స్పూన్ల నెయ్యి వేసి 2 కప్పుల మఖానాని కరకరలాడే వరకు వేయించండి. మఖానా మాడిపోకుండా దోరగా వేయించండి.ఇప్పుడు వీటిని రబ్డిలోకి వేయండి. రబ్డి చల్లారక డ్రై ఫ్రూట్స్‌తో గార్నిష్ చేసి అరగంట ముందు ఫ్రిజ్‌లో పెట్టండి. ఇంకేంటి అరగంట తర్వాత ఆరగించడమే.

బీట్‌రూట్ కట్‌లెట్స్..

1 పెద్ద బీట్రూట్ పొట్టు తీసి తురిమి పెట్టుకోవాలి.

2 మీడియం బంగాళాదుంపలు ఉడికించి పొట్టు గుజ్జులా చేయాలి.

1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్, 1 టేబుల్ స్పూన్ అల్లం పేస్ట్, 1 లేదా 2 తాజా పచ్చిమిర్చి తరుగు, అర టీస్పూన్ జీలకర్ర, అర స్పూన్ గరం మసాలా, ముప్పావు కప్పు జీడిపప్పు సన్నగా తరగాలి. రుచికి సరిపడా ఉప్పు.

తయారీ పద్ధతి..

పాన్‌లో ఆలివ్ ఆయిల్ వేడి చేసి అందులో జీరా వేయండి. జీలకర్ర చిటపటలాడాక అల్లం పేస్ట్ వేయించి కాసేపటికి బీట్ రూట్ తురుము, ఉప్పును వేయండి. బీట్‌రూట్ కొద్దిగా ఫ్రై అయ్యేవరకూ వేయించండి. ఇప్పుడు బంగాళాదుంప గుజ్జు, పచ్చిమిర్చి, గరం మసాలా, ఉప్పు వేసి వేయించండి.

ఇప్పుడు మంట ఆర్పేసి మిశ్రమాన్ని గోరువెచ్చగా అయ్యేవరకూ ఉంచండి.

మీ అరచేతుల్లోకి పిండిని తీసి వాటిని కట్‌లెట్‌లా చేయండి.

జీడిపప్పును తురుములా చేసి ఓ ప్లేట్‌లో వేయండి.

ఇప్పుడు టిక్కీలను జీడిపప్పు అంటుకునేలా నొక్కండి. తర్వాత ఓ పాన్‌లో నూనె వేసి తయారైన టిక్కీలను గోల్డెన్ బ్రౌన్ రంగులోకి వచ్చేవరకూ వేయించండి.

ఫ్రై అయిన టిక్కీలను పేపర్ నాప్‌కిన్‌పై వేయండి

వీటిని చట్నీతో వేడిగా సర్వ్ చేయండి.

ఈ ఆకు వేసి అన్నం వండితే జాస్మీనీలా ఉంటుందట



సాధారణంగా పులావ్, బిర్యానీ చేసేటప్పుడు కొన్ని ఎక్స్‌ట్రా మసాలాలు యాడ్ చేస్తాం. కొన్ని బిర్యానీ మసాలాలని అన్నంలో వేస్తాం. ఇవి మామూలు అన్నానికి మరింత రుచిని తీసుకొస్తాయి. అసలీ ప్రత్యేకత వేయలేం కానీ, బిర్యానీ ఆకు అయితే వేయొచ్చుగా. అవును బిర్యానీ ఆకు అన్నం ఉడికేటప్పుడు వేసి చూడండి. మామూలు అన్నం కంటే రుచి అమాంతం పెరుగుతుంది. దీనిని వేయడం వల్ల రుచి మాత్రమే కాదు. ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. ఇందులో బిర్యానీ ఆకులోని గొప్ప గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

సాధారణంగా బిర్యానీ ఆకులో విటమిన్ ఎ, బి6, విటమిన్ సి వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచి జీవక్రియను మెరుగు చేస్తాయి. ఇందులోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లు, అలెర్జీలను తగ్గిస్తాయి. డిజిటల్ జర్నల్ వెబ్ ఎమ్‌డిలో ప్రచురించిన ఓ అధ్యయనం ప్రకారం, బిర్యానీ ఆకుల్లో స్టెఫిలోకాకస్ ఆరియస్, ఇ కోలి వంటి బ్యాక్టీరియాను దూరం చేసే గుణాలు ఉంటాయి. దీంతో ఎన్నో సమస్యలు దూరమవుతాయి. అంతేకాకుండా, బిర్యానీ ఆకుల్లో అల్సర్, క్యాన్సర్‌కి కారణమయ్యే బ్యాక్టీరియా హెచ్‌పైలోరితో కూడా పోరాడే గుణాలు ఉన్నాయని తెలిపింది. అంతే కాదండోయ్ వీటిలో గుణాలు ఒత్తిడి, ఆందోళనను కూడా దూరం చేస్తాయి.

ఎలా వేయాలి.. మనం అన్నం ఉడికించేటప్పుడు కుక్కర్ అయినా, గిన్నెలో అయినా బిర్యానీ ఆకులను వేయాలి. అన్నం ఉడికాక ఈ ఆకుని తీసేయొచ్చు. బిర్యానీ చేసేటప్పుడు మామూలుగా ఎలాగూ మసాలా వేసే టైమ్‌లోనే ఇది వేస్తాం కదా. ఈ ఆకు వేయడం వల్ల రుచి వస్తుంది. నార్మల్‌గా అన్నం వండేటప్పుడు క్వాంటిటీని బట్టి ఒకటి, రెండు వేస్తే సరిపోతుంది. ఇలా వేయడం వల్ల ప్లేయిన్ రైస్ కూడా బిర్యానీ ఫ్లేవర్‌తో రుచి, వాసనతో నోరూరిస్తుంది.

పిల్లల్లో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా?

వైట్స్ హుడ్ లుకేమియా: లుకేమియా (బ్లడ్ క్యాన్సర్) అనేది ప్రపంచవ్యాప్తంగా యుక్తవయస్కులు, పిల్లలలో సర్వసాధారణమైన క్యాన్సర్. ప్రారంభ రోగ నిర్ధారణ, సకాలంలో చికిత్స చాలా ముఖ్యం అయినప్పటికీ, పెద్దల కంటే పిల్లలు ప్రారంభ చికిత్సకు సానుకూలంగా స్పందిస్తారని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అసలు ఈ బ్లడ్ క్యాన్సర్ అంటే ఏమిటి..? బ్లడ్ క్యాన్సర్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది? అన్న అంశాలపై ఇంటర్నేషనల్ క్యాన్సర్ ఆర్గనైజేషన్ నిర్వచించిన అధ్యయనం ప్రకారం.. లుకేమియా అనేది తెల్ల రక్త కణాలను ప్రభావితం చేసే క్యాన్సర్. మన శరీర రోగనిరోధక వ్యవస్థలో తెల్ల రక్తకణాలు ముఖ్యమైన భాగం. క్యాన్సర్ ఈ కణాలను ప్రభావితం చేసినప్పుడు, ఎముక మధ్యలో అసాధారణ తెల్ల కణాలు ఏర్పడతాయి. ఇది రక్తప్రవాహం ద్వారా శరీరంలోని ఇతర భాగాలకు వెళ్లి ఆరోగ్యకరమైన కణాలను నాశనం చేస్తుంది. ఈ ఆరోగ్యకరమైన కణాలు క్షీణించినప్పుడు, ఇన్ఫెక్షన్, వ్యాధులు పెరుగుతాయి. శరీరం బలహీనపడుతుంది. పిల్లలు, యుక్తవయస్కులు అటువంటి అంటువ్యాధులతో పోరాడటానికి పెద్దల కంటే బలంగా స్పందిస్తారు. పిల్లలు, యువకుల శరీరాలు క్యాన్సర్ చికిత్సలకు మెరుగ్గా స్పందిస్తాయని గుర్తించారు.

పిల్లలలో బ్లడ్ క్యాన్సర్: ప్రమాద కారకాలు లుకేమియా కుటుంబ చరిత్రను కలిగి ఉండటం వలన పిల్లలలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దీనిని లి-ఫ్రామెని సిండ్రోమ్ అంటారు. దీని అర్థం వంశపారంపర్య క్యాన్సర్ ప్రమాదం. ప్రభావితమైన జన్యువుల ఆధారంగా పిల్లలకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. పిల్లవాడు ఇంతకు ముందు ఏదైనా రేడియేషన్ థెరపీకి గురైనట్లయితే, లేదా బెంజన్ వంటి రసాయనాల అధిక వినియోగానికి గురైనట్లయితే, లుకేమియా అభివృద్ధి చెందే ప్రమాదం పెరుగుతుంది.

పిల్లలలో బ్లడ్ క్యాన్సర్ లక్షణాలు ఏమిటి? చాలా మంది పిల్లలకు లుకేమియా అసాధారణ లక్షణాలు లేవు. ఇది రోగనిరోధక సంబంధిత వ్యాధి. రాజీపడిన రోగనిరోధక వ్యవస్థ కలిగిన ఎవరైనా అనుభవించే ప్రతిదీ లుకేమియా బాధితులలో కూడా కనిపిస్తుంది.

విపరీతమైన అలసట: పిల్లవాడు అన్ని సమయాలలో అలసిపోయినట్లు, ఇతర పిల్లలతో ఆడుతున్నప్పుడు ఆక్సీజన్తో అలసిపోయినట్లు అనిపిస్తే, ఇది రోగనిరోధక వ్యవస్థ సమస్యకు సంకేతం కావచ్చు. పిల్లవాడు ఏదైనా కఠినమైన పనులు చేయలేకపోవటం, ఎప్పుడు చూసిన బలహీనంగా ఉన్నట్లయితే వెంటనే దాని తగిన వైద్య పరీక్షలు చేయించాలి.

రక్తస్రావం లేదా గాయాలు: పిల్లలకి తరచుగా గాయాలు ఉంటే, అవి త్వరగా నయమయ్యేలా లేదా నయం కావడానికి చాలా సమయం తీసుకుంటే వెన్నులు చేయించాలి. పిల్లలకి రక్తస్రావం ఉండే, వెంటనే వైద్య సహాయం తీసుకోండి.

ఇన్ఫెక్షన్ , జ్వరం: ఇన్ఫెక్షన్, జ్వరం అనేవి పిల్లలు పెద్దలలో అన్ని రకాల క్యాన్సర్ల సాధారణ లక్షణం. పిల్లలకి నిరంతర జ్వరం ఉంటే, జ్వరం చాలా కాలం పాటు తగ్గకపోతే, వెంటనే ఆయా టెస్టులు చేయించాల్సి ఉంటుంది. మీకు తరచుగా ఇన్ఫెక్షన్లు మరియు జ్వరాలు ఉంటే, సాధారణ మందులతో సరిగ్గా తగ్గకపోయినా, తరచుగా వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది. వెంటనే పరీక్షలు చేయించుకోవాలి.

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు: మీరు తరచుగా లేదా నిరంతర దగ్గు లేదా శ్వాస తీసుకోవడంలో ఎటువంటి అంతర్లీన శ్వాసకోశ సమస్యలు లేకుండా ఉంటే జాగ్రత్తగా ఉండండి. లుకేమియాతో పోరాడుతున్న పిల్లలకి విలక్షణంగా లేని ఇతర లక్షణాలు ఉన్నాయి. వీటిలో దగుళ్ల సమస్యలు, శరీరంపై దద్దుర్లు, వేగంగా బరువు తగ్గడం, శరీరంలోని ఏదైనా భాగంలో వాపు, కీళ్ల నొప్పులు, తిమ్మిర్లు, తలనొప్పి, నిరంతర వాంతులు ఉన్నాయి. మంచి జీవనశైలిని గడపడం, మీ పిల్లల కోసం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్లాన్ చేయడం ఈ రోజు ఏ తల్లిదండ్రులకైనా మొదటి ప్రాధాన్యతగా ఉండాలి. ముఖ్యంగా కోవిడ్ అనంతర కాలంలో ఇవి మరీ తప్పనిసరి.

మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ ఇలా చేయండి

ఉరుకులు పరుగుల జీవితంలో జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా గుండె రోగాలు వస్తుంటాయి. గుండె శరీరంలో అతి ముఖ్యమైన అంగం. అందుకే గుండెను పరిరక్షించుకోవల్సిన బాధ్యత ఉంది. తెలిసో తెలియకో చేసే తప్పులు ఆ గుండెను అనారోగ్యానికి గురి చేస్తాయి.

రోజువారీ జీవితంలో చాలా సార్లు అనారోగ్యకరమైన పదార్థాలు తీసుకుంటుంటాం. ఇవి గుండె ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపిస్తుంటాయి. అందుకే ఇటు గుండెతో పాటు అటు శరీరంపై కూడా ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా అధిక కేలరీలు, సోడియం ఉండే ఆహార పదార్థాల్ని దూరం పెట్టాలి. ఎందుకంటే ఇవి స్థూలకాయం, డయాబెటిస్, హృద్రోగం వంటి సమస్యలకు దారితీస్తాయి. ఈ వ్యాధుల్నించి దూరంగా ఉండాలంటే ఈ ఆహార పదార్థాలను దూరంగా ఉంచాలి.

కూరగాయలు, పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో మనిషి శరీరానికి కావల్సిన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కూరగాయలు, పండ్లలో కేలరీలు తక్కువగా ఉండి..ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కూరగాయలు, పండ్లు, ప్లాంట్ ఫుడ్స్ గుండె రోగాల్ని నియంత్రించడంలో దోహదపడతాయి. అందుకే మీ డైట్‌లో ఆకు పచ్చని కూరగాయల్ని చేర్చాలి.

ఇక తృణ ధాన్యాల్లో ఫైబర్ మోతాదు అధికంగా ఉంటుంది. ఇందులో పోషక పదార్థాలు కూడా ఎక్కువే. బ్లడ్ ప్రెషర్, గుండె సంబంధిత వ్యాధుల్ని తగ్గిస్తాయి. ప్రాసెస్డ్ ఫుడ్‌ను దూరంగా పెట్టి..ఆ స్థానంలో తృణ ధాన్యాల్ని చేర్చాలి.

మీరు తినే ఆహారంలో ఉప్పు విషయంలో జాగ్రత్త అవసరం. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటుకు గురవుతారు. ఇది గుండెపోటు ముప్పును పెంచుతుంది. ఉప్పు వాడకాన్ని తగ్గించడం ద్వారా వ్యాధుల్ని దూరం చేయవచ్చు.

శమీ వృక్షం (జమ్మిచెట్టు) గొప్పతనం

ముస్లింల ఆధీనంలో ఉన్న బహ్రెయిన్ దేశంలోని భయంకరమైన ఎడారిలో ఒక జమ్మి చెట్టు ఉంది. ప్రపంచవ్యాప్తంగా దీనిని చూడడానికి ప్రతీ ఏడాది దాదాపు 50 వేల మంది పర్యాటకులు వస్తున్నారు. దీని వయసు 400 ఏళ్ల పై మాటే. ఏ ప్రాణీ బ్రతికే అవకాశంలేని ఎడారిలో ఈ ఒక్క చెట్టే నిలిచి ఉంది. ఇది ప్రకృతిలోనే అరుదైన వింతల్లో ఒకటి. ఇది ఎలా నిలిచి ఉందో నేటికీ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. వారికి తెలిసిన విషయం ఒక్కటే షజర్ అల్ హయత్ అని పిలిచే ఈ చెట్టు భూమిలో కిలోమీటర్ల కొద్దీ వేళ్లు పంపి నీరు సేకరిస్తోందని తేల్చారు. అంతేకాదు దీని ఆకులు వాతావరణంలో ఉండే కొద్ది పాటి తేమ కూడా సేకరిస్తుందని అంటున్నారు.

జమ్మి చెట్టు ఎంత దుర్భర పరిస్థితుల్లో అయినా జీవించగలదని చెప్పడానికి ఇదే సజీవతార్కాణంగా ఘోరమైన ఎడారిలో నిలిచింది.

జమ్మిచెట్టు హిందువులకే కాక మహమ్మదీయులకు కూడా ప్రాణప్రదమైన చెట్టు. అరబ్బు ఎమిరేట్ల దేశానికి జమ్మిచెట్టు జాతీయ వృక్షం. రాజ స్థాన్ రాష్ట్రవృక్షం కూడా జమ్మిచెట్టే.

ఆంధ్రవ్యాసుల వారిని ఒక సారి ఒకభక్తుడు జమ్మిచెట్టు గురించి ప్రశ్నించాడు. పాండవులు జమ్మిచెట్టు మీదే ఎందుకు ఆయుధాలు దాచారు? అనేక వృక్షాలు ఉన్నాయి కదా అని అడిగాడు.

దానికి వారు ఇచ్చిన సమాధానం ఇది.

జమ్మిచెట్టు వేదకాలం నాటి నుంచీ పరమ పూజ్యమైన వృక్షం. దీనికి ఉన్న ప్రాధాన్యత హిందూధర్మంలో మరో చెట్టుకులేదు. ఇందులో అగ్ని దాగి ఉందని సనాతనుల నమ్మకం. ఇది క్షత్రియానికి చెందింది. రావి చెట్టు పురుషతత్వాని చెందిన అగ్నితత్వ వృక్షం. పూర్వం ఈ రెండింటినీ రాపాడించి అగ్నిని సృష్టించేవారు. ఏటి పుల్లలు కూడా సమిధలుగా యజ్ఞయాగాది క్రతువులలో వాడేవారు.

రామాయణంలో కూడా శమీ వృక్షప్రస్తావన ఉంది. రాముడు కూడా అర్చించాడని కొందరు చెబుతుంటారు. పాండవులు దీన్ని ఆరాధించారనడంలో ఎటువంటి సందేహంలేదు. వీరులకు అతి ముఖ్యమైంది ప్రాణం కన్నా అయుధం. నిజమైన వీరుడు తన ఆయుధాన్ని వీడి ఉండడు. అలాగే నేలమీద కూడా పెట్టడు. దానికి అనేక కారణాలు ఉంటాయి. వీరుడి స్పర్శతగిలితే ఆయుధంలోకి చేతనత్వం ప్రవేశిస్తుంది. దాని వల్ల ఆ ఆయుధం మహాశక్తిమంతమవుతుంది. ఒక సారి ఆయుధాన్ని చేత పట్టాక దాన్ని ఎప్పుడూ నేల మీద పెట్టరు. అలా పెడితే ఆయుధంలో చేరిన వీరుని శక్తి భూమి లాగేసుకుంటుంది. భూమికి ఆ విధమైన ఆకర్షణ శక్తి ఉంది. కనుకనే నేటికీ ఆధునిక సైనికులు కూడా నేల మీద ఆయుధాన్ని పెట్టరు. అంతేకాదు నేల వైపు ఆయుధాన్ని చూపరు కూడా. కేవలం మహామహులు చనిపోయినప్పుడు మాత్రమే ఆయుధాన్ని నేలవైపు చూపుతారు అంతే.

ఈ నేపథ్యంలో పాండవులు వనవాసం చేసి అజ్ఞాతవాసానికి వెళ్ళే టప్పుడు తమ ఆయుధాలు ఎక్కడ ఉంచాలి అనే సంశయం కలిగింది. ఎందుకంటే అజ్ఞాతవాసంలో తమ ఆయుధాలు తమతోనే ఉంచుకుంటే వాటి కారణంగా తాము దొరికిపోయే అవకాశం ఉంది. అందులోనూ అర్జునుడు, భీముడు, ధర్మరాజు, నకులుడు, సహదేవుడి ఆయుధాలు దైవదత్తాలు. అవి చూడగానే ఇట్టే అవి భూమి మీద తయారైనవి కాదని తెలిసిపోయే అవకాశం ఉంది. కనుక తప్పని సరి పరిస్థితుల్లో వీటిని ఎక్కడైనా దాచాలి. ఎక్కడ దాచాలి అనేది ప్రశ్న వచ్చింది.

దీనికి అర్జునుడు ముందుగా సర్వేచేసి ఒక శ్మశానాన్ని నిర్ణయిస్తాడు. దాని పక్కనే ఉన్న అతిపెద్దశాఖలు ఉన్న జమ్మిచెట్టు ఎంచుకుంటాడు. దైవదత్తమైన ఆయుధాలు మోయాలంటే అది దైవవృక్షమే అవ్వాలి. కనుక దాన్ని ఎంచుకుంటాడు.

నిజానికి అర్జునుడు కూడా గాండీవాన్ని ఎత్తలేడు. కేవలం శ్రీకృష్ణుని అనుగ్రహం వల్ల దాన్ని ప్రయోగించగలుగుతాడు. శ్రీకృష్ణుడు అవతారం చాలించిన వెంటనే అర్జునుడు గాండీవాన్ని ప్రయోగించి బాబాలు వేయలేక కిరాకులతో గాండీవంతో కర్రసాము చేస్తూ యుద్ధం చేయబోతాడు. వారు అర్జునుణ్ణి చిన్నపిల్లాడిని గెలిచినట్టు గెలిచి యాదవ కాంతల్ని ఎత్తుకుపోతారు. కనుక అంత మహిమ ఉన్న అయుధాలు మోయాలంటే తప్పనిసరిగా అది దివ్యవృక్షమే అయిఉండాలి.

సరే ఇక్కడ మరో ప్రశ్న రావాలి. చెట్టుమీదే ఎందుకు పెట్టాలి? దీనికి కారణం ముందే చెప్పుకున్నాము. భూమి మీద అయుధాలు ఉంచరాదు. అరణ్యంలో భూమి మీద అయుధాలు ఉంచితే పందులు పందికొక్కులు వంటివి తవ్వి వాటిని బయటకు తీసే ప్రమాదం ఉంది. వర్షం పడినప్పుడు భూమి పీల్చుకునే నీరు అయుధాలను ఏడాది పాటు నష్టపరచవచ్చు. కనుక భూమి మీద పెట్టలేరు, భూమి లోపలా పెట్టలేరు. కనుకనే చెట్టుపై పెట్టాల్సివచ్చింది.

ఒక జమ్మిచెట్టులో అగ్ని తత్త్వం ఉండడం వలన దానికి ఆయుధాలలోని అగ్నితత్త్వానికి మిత్రత్త్వం కుదురుతుంది. జమ్మికి ఉన్న మరో ముఖ్య లక్షణం అది ఏ వాతావరణంలో అయినా తన పచ్చదనం కోల్పోదు. మిగిలిన చెట్టు అలా కాదు. వాతావరణ ప్రభావానికి త్వరగా లోనై మోడు కావడం జరుగుతుంది.

మరో ముఖ్యవిషయం ఏమిటంటే జమ్మిచెట్టు దాదాపుగా అడవుల్లో చాలా ఎత్తుగా ఉంటాయి. వాటిని ఎక్కడానికి ఏలు లేకుండా ఉంటాయి. ఇది కేవలం జంతు, వృక్షశాస్త్రవేత్తలకు మాత్రమే తెలుసు. ఎందుకంటే జమ్మి చెట్టును తినని శాకాహార జంతువు చాలా అరుదు. గడ్డితినే అన్ని జంతువులు జమ్మిని తింటాయి. కనుక జమ్మిని ఏ జంతువుకా జంతువు అందినంత తినేస్తే ఎవరికీ అందనంత ఎత్తున అది పెరుగుతుంది. అంటే ఒంటెలూ జిరాఫీలు వంటివి కూడా తినేయగా వాటికి కూడా అందనంత ఎత్తుగా మాను పెరుగి అక్కడ నుంచీ పెరిగిన కొమ్మలే చెట్టుకు నిలుస్తాయి. అదే మాట అర్జునుడు కూడా అంటాడు. తాను చూసిన జమ్మిచెట్టు మానవులు, జంతువులు ఎక్కడానికి అతికష్టమైనది అని దానికి ఉన్న మరో లక్షణం చెబుతాడు **(భీమశాఖా దురారోహా శ్మశానన్య సమీపతః).**

ఇక్కడ ఉన్న మరో విశేషం ఏమిటంటే అది అందరికీ పూజనీయమైన చెట్టే అయినా శ్మశానం పక్కనే ఉంది కనుక ఎక్కువ మంది తరచూ పూజించరు. బ్రతికి ఉన్నవాడు శ్మశానానికి వెళ్ళడానికి ఇష్టపడడు. చచ్చినవాడు చేటు చేసే అవకాశం లేదు. ఇదికాక పల్లెకార్ల మనస్తత్త్వం అర్జునుడు చాలా బాగా పట్టాడు. నేటికీ పేవమొక్కలు పెరిగే దశలో ఉన్నప్పుడు దానికి ఒక చెప్పు వేళ్ళాడు దీస్తారు. చెప్పు అవమానకరమైంది. బుద్ధిఉన్న వాడు ఎవడూ ఒకటి కాలి చెప్పు వేళ్ళాడుతున్న చెట్టు కొమ్మ విరిచి నోట్లో పెట్టుకోడు. నేటికీ నిలిచి ఉన్న ఇటువంటి పొరుషాన్ని అర్జునుడు ఆనాడు వాడాడు.

ఆయుధాలు అన్నీ ఒక శవం ఆకారంలో మూటగట్టి చెట్టుపై పెట్టించాడు. మూటలోకి నీటి చుక్క కూడా జారకుండా కట్టారు. ఎప్పుడైతే చెట్టు మీద శవం ఉందో ఆ చెట్టును ఎవరూ నరికే అవకాశంలేదు. అందులోనూ దానికి శవం నుంచీ వచ్చే వాసనలు వెదజల్లే ఏర్పాటు కూడా చేశారు. ఇది చాలదన్నట్టు అది తమ తల్లి శవం అనీ తమ ఆచారం ప్రకారం శవాన్ని చెట్టుమీద ఉంచాలని ప్రచారం చేశారు.

(అబద్ధం శవమత్రేతి గంధమాఘ్రాయ పూతికం ,!!

అశితశవన్నేయం మాతా న ఇతి వాదిన:! కులధర్మో?యమస్మాకం పూర్వైరాచరితోష!!

పూర్వం ప్రాణం ఉన్న మనిషికి ఇచ్చిన గౌరవం చనిపోయిన శవానికి కూడా ఇచ్చేవారు. కనుక ఎవరూ శవం ఉన్న చెట్టు మీద అనుమానం వచ్చే అవకాశం లేదు. పైగా అది జనులు తిరిగేది కాదు. వారికి కనపడే విధంగా లేదు. చాలా మరుగు ప్రదేశంలో ఉంది. అటువంటి చెట్టు మీద దివ్యమైన ఆయుధాలు ఏడాదిపాటు భరించే శక్తి ఉంది, విరిగిపోని కొమ్మల మీద నకులుడు చెట్టు ఎక్కి, ఆయుధాలు పెట్టి కట్టి వచ్చాడు

(తాముపారుహ్య నకులో ధనూంషి నిదధత్త్వయం,!

యత్ర చాపశ్యత న వై తిరో వర్షాణి వర్షతి ! తత్ర తాని దృఢైః పాశైః సుగాఢం పర్యబంధత).!

జమ్మిచెట్టే ఎంచుకోవడానికి మరో కారణం ఉత్తరాదిలో జమ్మిని కలప కోసం నరకరు. అది ప్రకృతి సహజంగా మరణించిన తరువాతే కలప సేకరిస్తారు. మరో విచిత్రమైన అంశంమేమంటే అది పాలం మధ్యలో పుట్టినా దాన్ని కదల్చరు. అలాగే పెరగనిస్తారు. నేటికీ ఆచరించే మరో విశేషం ఏమిటంటే జమ్మి కలప ఉపయోగించి మంచం తయారు చేసి దానిమీద శయనించరు.

అంతగా దాన్ని ఆరాధిస్తారు...

బొమ్మల కొలువు

దేవీ నవరాత్రి ఉత్సవాల సమయంలో మన దేశంలోని అన్ని హైందవ గృహాలు, దేవాలయాలు ఒక ప్రత్యేక కళను సంతరించుకుంటాయి.

గృహాలలో, ఆలయాలలో బొమ్మలకొలువులు ఏర్పాటు చేస్తారు. కొన్ని ప్రాంతాలలో సంక్రాంతి పండగ సమయంలో కూడా బొమ్మల కొలువులు పెట్టే ఆచారం వుంది.

గృహిణులు తమ వద్ద నున్న బొమ్మలననుసరించి మూడు , ఐదు,ఏడు, తొమ్మిది మెట్లు వరసలలో బొమ్మల కొలువు పెట్టడం ఆచారం.

కొలువు బొమ్మలను పేర్చడంలో కొన్ని నియమాలు , సూత్రాలు వున్నవి.

భగవంతుడి దశావతారాల సూత్ర ప్రకారం ఈ సృష్టి పరిణామ క్రమాన్ని మానవుడి అభివృద్ధి క్రమాన్ని దృష్టిలో పెట్టుకొని క్రింది మెట్లనుండి పై మెట్లవరకు వివిధ వర్ణాల,వివిధ ప్రమాణాలలో బొమ్మలను అమరుస్తారు.

మొదటి మెట్టుమీద చిన్న చిన్న ఇళ్ళు , గుడులు , గోపురాలు , పాలాలు ,చెట్లు, పూలతీగలు మొదలైన పచ్చని ప్రకృతితో నిండిన బొమ్మలు పేర్చాలి.

రెండవ మెట్టు : మీద చేపలు,తాబేలు నత్త, పీత, శంఖు వంటి జలచరాల బొమ్మలు

మూడు, నాలుగు మెట్ల పైన క్రిమి కీటకాలు , బ్రమరాలు

5 వ మెట్టు మీద నాలుగుకాళ్ళ జంతువులు, పక్షుల బొమ్మలు అమర్చాలి.

6 వ మెట్టు మీద బుద్ధిజీవులైన మానవరూపాల బొమ్మలు

7వ మెట్టు పైన మహనీయులు , మహర్షుల బొమ్మలతో నింపాలి.

8వ మెట్టు పైన అష్టదిక్పాలకులు, నవగ్రహనాయకుల బొమ్మలు, పంచభూతాల బొమ్మలు తీర్చివిద్దాలి.

అన్నిటికంటే ఉన్నతమైన

9 వ పై మెట్టు మీద మొదట వినాయకుని బొమ్మ పెట్టి,తరువాత బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను లక్ష్మీ, సరస్వతి, పార్వతి దేవీల బొమ్మలను చక్కగా అమర్చాలి.

లక్ష్మీ దేవికి, సరస్వతీ దేవికి మధ్యన పరాశక్తి లేక దుర్గాదేవి దేవి బొమ్మ పెట్టాలి.

ఈవిధంగా సంప్రదాయబద్ధంగా బొమ్మలకొలువు పెట్టి నవరాత్రి ఉత్సవాలలో ముగురమ్మలనూ భక్తితో సకల సౌభాగ్యాలు సిద్ధిస్తాయి...

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా బయింపడగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపీఎంపీ, బీపీఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

Compli

ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో.....!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)

మాకల మార్కండేయ

(నిన్నటి తరువాయి)

(మిగతా రేపటి సంచికలో)

అప్పుడు ఏమి వస్తుంది?

ఈ దేశంలో ఉన్న హిందువులు అందరూ కూడా మతం మారనక్కరలేదు. మెజార్టీ హిందువులు మారితే చాలు ఈ దేశాన్ని ముక్కలు చేసి క్రైస్తవరాజ్యాలుగాను, ముస్లీం రాజ్యాలుగాను మార్చుకుంటారు.

అందుకే కదా! ఈ మత ప్రచారాలు, ఈ మత మార్పిడులు, మత విస్తరణలు. ఒక్కసారి చరిత్రలోకి వెళితే! వాస్తవాలు అర్థమవుతాయి.

2వేల సంవత్సరాల క్రితం క్రైస్తవ మతం లేదు, క్రైస్తవ రాజ్యాలు లేవు. కానీ! ఈ రోజు ప్రపంచంలో అత్యధిక దేశాలలో క్రైస్తవం విస్తరించింది. ప్రపంచంలోని 193 దేశాలలో సగానికి పైగా అంటే 80 దేశాలలో క్రైస్తవుల సంఖ్య అధికంగా ఉన్నారు. ప్రపంచ జనాభాలో క్రైస్తవుల శాతం 31.51% గా ఉన్నారు.

అలాగే 14 వందల సంవత్సరాల క్రితం ఇస్లామ్ మతం లేదు, ఇస్లామ్ రాజ్యాలు లేవు. కానీ ఈ రోజు ప్రపంచంలో అధికంగా 27 దేశాలలో ఇస్లామ్ మత రాజ్యాలు ఉన్నాయి. అదే విధంగా 40కి పైగా దేశాలలో ముస్లిమ్‌లు అధిక సంఖ్యాకులుగా ఉన్నారు. ప్రపంచ జనాభాలో ముస్లిమ్‌ల శాతం 23.18% గా ఉన్నారు.

అదే విధంగా ప్రపంచంలో నాస్తిక దేశాలు 10 ఉన్నాయి. అలాగే ప్రపంచ జనాభాలో 7.08 బౌద్ధులు ఉంటే, రెండు బౌద్ధ దేశాలు ఉన్నాయి.

ప్రపంచ జనాభాలో 0.2 శాతం యూదులు ఉంటే, యూదు దేశం ఒక్కటి ఉంది.

కానీ! ప్రపంచ జనాభాలో 14.98% ఉన్న హిందువులకు మాత్రం ఏ ఒక్క దేశం కూడా హిందూమతాన్ని అధికారిక మతంగా గుర్తించకపోవడం ఆశ్చర్యకరం.

మన దేశంలో హిందువులు అధిక సంఖ్యాకులే కదా అని అంటారేమో మన దేశంలో హిందువుల సంఖ్య ఎక్కువ ఉన్నా కూడా మనదేశం అధికారికంగా సెక్యులర్ దేశం. ఒకప్పుడు నేపాల్ దేశం అధికారికంగా హిందూదేశంగా ఉండేది. తరువాత అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వం దానిని కూడా సెక్యులర్ దేశంగా మార్చడం వలన పున్న ఒక్క హిందూ దేశం కూడా లేకుండా పోయింది.

అదే విధంగా ప్రపంచంలో అతి పురాతన మతం మన హిందూమతం. అలాగే ఒకప్పుడు ప్రపంచం అంతా విస్తరించి ఉన్న మతం కూడా హిందూమతం మాత్రమే. కానీ! నేడు అనేక దేశాలలో కనుమరుగైపోయింది. అదే విధంగా హిందూమతానికి పుట్టినిల్లయిన భారతదేశంలో కూడా వేయి సంవత్సరాలుగా రెండు మతాల దాడులతో, ఆ మతరాజ్యాల పాలన, బానిసత్వం, దౌర్జన్యాల కారణంగా హిందువులు ఎన్నో కష్టాలను అనుభవిస్తున్నారు. అదే విధంగా వివిధ కుట్రల కారణంగా ఈ దేశంలోని స్వార్థపరులైన రాజకీయనాయకులచే భారతదేశంలోనే హిందూమతం వివక్షకు గురౌతోంది అన్నది వాస్తవం.

సుమారు 100కు పైగా దేశాలు సెక్యులర్‌గా ఉంటే అందులో అధిక శాతం దేశాలలో క్రైస్తవం కానీ, ఇస్లామ్ కానీ అనధికారిక మతంగా ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.

అంటే! గడచిన 2 వేల సంవత్సరాల ప్రపంచ చరిత్రను కనుక తీసుకున్నట్లయితే క్రైస్తవం, ఇస్లామ్ మతాలు రెండూ ప్రపంచంలోని ఇతర నాగరికతలను అంతం చేస్తూ, ఇతర మతస్థుల మతం మారుస్తూ వారి మతరాజ్యాలను స్థాపించుకుంటూ వస్తున్నారు.

కాబట్టి! మనం అర్థం చేసుకోవలసింది ఏమంటే మత ప్రచారం, మతమార్పిడి ఎందుకంటే భారతదేశంలో వారి మత రాజ్యాల స్థాపన కోసమే అన్నది సుస్పష్టం.

మన రాజ్యాంగంలో మత స్వేచ్ఛ ఇచ్చారంటే దాని అర్థం ఎవరైనా, ఏ మతమైనా ఆచరించుకోవచ్చు. తప్పులేదు. సమానత్వం, మతసామరస్యం. మన నరనరాల్లో ఉంది. అదే పసుధైకకుటుంబకం.

కానీ! మతాన్ని ప్రచారం చేసుకునే హక్కును కల్పించడంలోనే కుట్ర కోణం దాగి ఉంది. ఎందుకంటే హిందువులు మతప్రచారం చేసుకోవడంలేదు. వారి కార్యక్రమాలను వారు చేసుకుంటున్నారు.

కానీ! క్రైస్తవులు, ముస్లీమ్‌లు రాజ్యాంగంలోని మత స్వేచ్ఛను అడ్డుపెట్టుకొని మత ప్రచారాలకు, మత మార్పిడులకు పాల్పడుతున్నారు. దీనివల్ల జరిగే నష్టం ఏమంటే కొంత కాలానికి మన భారతదేశంలోనే హిందువులు మైనార్టీలు అయిపోయే ప్రమాదం చాలా దగ్గరలోనే వుంది. అలాగే క్రైస్తవ, ఇస్లామ్ మతాలు అధిక సంఖ్యాకులైతే వారి మత రాజ్యాల స్థాపన కోసం వారి మధ్య పోటీ ఏర్పడి అంతర్యుద్ధాలకు దారితీస్తుంది. అదే జరిగితే భారతీయులుగా ఆ రెండు మతాలలోకి మారిన మన మంతా ఆ మతాల పేరుతో జరిగే మారణ హోమంలో మనని మనం నరుక్కోవలసి వస్తుంది.

అంటే ఈ మత ప్రచారాలు, మత మార్పిడులు కారణంగా మన భారతదేశంలో జరుగనున్న ముప్పును ప్రతి ఒక్క భారతీయుడు గమనించవలసిన అవసరం ఎంతైనా వుంది. అలాగే వీటిని అడ్డుకునేందుకు రాజ్యాంగంలో సరైన సవరణ చేయగలిగే ప్రభుత్వాలను ఎన్నుకోవలసిన అవసరం కూడా ప్రతీ భారతీయుడిపైనవుంది.

స్వాతంత్ర్యానంతరం మన దేశంలోని రాజకీయ నాయకులు, పాలకులు, అధికారులు మెజార్టీల గురించి మాట్లాడాలన్నా, వారి సమస్యలను పరిష్కరించాలన్నా మతతత్వంగాను, మైనార్టీల గురించి మాట్లాడాలన్నా, వారి సమస్యలను పరిష్కరించాలన్నా లౌకిక వాదంగా భావించే విచిత్ర పరిస్థితి నెలకొంది. ఇటువంటి పరిస్థితి ఏర్పరచడానికి పెద్ద కుట్రే జరిగింది.

ఇందులో మిగిలిన కారణాలు ఎలాఉన్నా హిందువుల తప్పిదమే ఎక్కువ. హిందువులకు వ్యతిరేకంగా ఏ సంస్థకానీ, ఏ రాజకీయ పార్టీ కానీ, ప్రభుత్వం కానీ ఏ నిర్ణయం తీసుకున్నా ఒక్క హిందువూ స్పందించడు. కానీ! హిందువులకు వ్యతిరేకంగా తీసుకునే ప్రతి నిర్ణయానికి మైనార్టీలు మద్దతుగా నిలుస్తారు.

అందుకే అన్ని రాజకీయ పార్టీలు హిందూవ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రాజకీయ లబ్ధిని పొందుతున్నాయి. **(మిగతా రేపటి సంచికలో)**

కేసీఆర్‌కు చంద్ర గండం ?

(విశాఖ సమాచారమ్): ప్రతినిధి : కొన్ని కొన్ని పదాలను విడి విడి గా కాకుండా. జంటగా పలకడం తెలుగు వారికి ఒక అలవాటు. ఒక అన్నావాయితీ. ఉదాహరణకు., అలు-మగలు, ఇల్లు వాకిలి, ఈడు -జోడు, తాడు బొంగరం, ఆకు వక్క, ముద్దు ముచ్చట, ఉలుకు పలుకు, ముక్కూ మొహం, కాళ్ళూ - చేతులూ, ఒడ్డూ -పొడుగూ, తల్లీ పిల్లా.., మంచి చెడు అని ఇలా అంటుంటాము కదా, ఆయా సందర్భాలను బట్టి!

అలాగే, తెలంగాణ -ఆంధ్ర అనేది కూడా జంట పదమే . తెలంగాణ, ఆంధ్ర అనే వాటి ఆస్థిత్వాలు ఒకదానిలో ఒకటి అంతర్భాగాలు. రెండూ కలిపితే తెలుగు జాతి. నిండుగా వెలిగే జాతి. నిద్రలేచింది మొదలు, ఆంధ్ర వారికి తెలంగాణ కావాలి. తెలంగాణకు ఆంధ్ర వారు కావాలి. ఈ రెండూ -ట్విన్ స్టేట్స్. జంట నగరాల లాటి, జంట రాష్ట్రాలు. రాజకీయం గా సైతం ఆంధ్ర పరిణామాలు తెలంగాణ రాజకీయ గమనాన్ని అమితంగా ప్రభావితం చేస్తుంటాయి.

హైదరాబాద్ జంటనగరాలు, రంగారెడ్డి జిల్లా, వాటి పరిసర ప్రాంతాలు, ఖ(క)మ్మం, నిజామాబాద్, నల్గొండ వంటి జిల్లాలలో ఆంధ్ర మూలాలు కలిగిన జనం లక్షల సంఖ్యలో నివసిస్తూ ఉండడమే ఇందుకు కారణం. దాదాపు 60 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు, ఇతర తెలంగాణ జిల్లాలకు మొదలైన సీమాంధ్ర ప్రాంత వాసుల 'వలస', అప్పటి నుంచి ఇప్పటి వరకు నిరంతరం కొనసాగుతూనే ఉంది. ఇక ముందూ ఉంటుంది కూడా. తెలంగాణ లోని పుట్టి పెరిగి, చదువు 'కొని', పెళ్లిళ్లు చేసుకుని, పిల్లల్ని కని , ఉద్యోగాలు చేసి, రిటైర్ అయ్యి, అనాధ శరణాలయం లో చేరి, చనిపోయి, స్మశాన వాటికలకు చేరిన ఆంధ్రులకు లెక్కే లేదు. లక్షల్లో ఉంటారు.

హైదరాబాద్ ను తెలంగాణ వాసులతో పాటు బీ ఆంధ్రులు కూడా ఒక 'లాండ్ ఆఫ్ ఆపర్చునిటీస్' గా మలుచుకోవడమే ఇందుకు కారణం. సీమాంధ్ర ప్రాంతపు ప్రజల డైనందిన జీవితాలను ప్రభావితం చేసే రాజకీయ, అధికార, వ్యాపార, సామాజిక, పారిశ్రామిక వర్గాలవారు హైదరాబాద్ లో స్థిర నివాస భవనాలు, ఆస్తి పాస్తులు లేని వారిని వేళ్ళ మీద లెక్కించవచ్చు. అక్కడ సర్వ మౌసాలు, ఫారాలు నేరాలు, అరాచకాలు,అక్రమాలు, వ్యాపారాలు చేసేవారి ఆస్తిపాస్తులు ఇక్కడే గుట్టలు గుట్టలు గా పోగడి పోయి, తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఇతోధికంగా దోహదం చేస్తున్నాయి.

తెలంగాణ లోని సీమాంధ్రులు కేసీఆర్ పట్ల గుర్రుగా ఉన్నదీ, లేనిదీ ఖ(క)మ్మం బరిలో గెలిచే వారిని బట్టి అంచనా వేయ వచ్చు. అక్కడ బీఆర్ఎస్ తరపున పువ్వాడ అజయ్ కుమార్ బీ కాంగ్రెస్ తరపున తుమ్మల నాగేశ్వర రావు బరిలోకి దిగుతున్నారు. అక్కడ బీజేపీ , ఇతర చిల్లర మల్లర అభ్యర్థుల పేర్లు కూడా బ్యాలెట్ బాక్స్ పై ఉన్నప్పటికీ బీ పీఠిద్దర మధ్యే ప్రధాన పోటీ అనడం లో సందేహం ఏమీ లేదు.

పీఠిద్దరూ కమ్మ వర్గీయులే. ఖ(క)మ్మం లో పువ్వాడ అజయ్ గెలిస్తే, తెలంగాణ లోని సీమాంధ్రులలోని అత్యధికులు కేసీఆర్ పట్ల గుర్రుగా లేరనే భావనకు రావచ్చు.

కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావు గెలిస్తే మాత్రం, కేసీఆర్. ఒక్కసారి తన రాజకీయాన్ని పునః సమీక్షించుకోవాల్సి ఉంటుంది. తెలంగాణ లో స్థిరపడని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు.

మన కళ్ల ముందు పెరిగాడు

● రూ.2వేల కోట్లకు ముంచేశారు! ● ఆగస్టులో బోర్డు తిప్పేసిన రాధారామ్ కంపెనీ ● తాజాగా హైదరాబాద్‌లో లొంగిపోయిన నింధితులు ● దుగ్గిరాలవాడులో బాధితుల ఆందోళన

జి.కొండూరు: మన కళ్ల ముందు పెరిగాడు.. మన ఇళ్లలో తిరిగినోడు.. మన పిల్లలకు ఉద్యోగాలు ఇస్తున్నాడు. వాడు ఎదుగుతూ మనవాళ్ల ఎదుగుదలకు ఉపయోగ పడుతున్న వాడిని ఆర్థికంగా ఆదుకుందాం.. పైగా నూటికి రూ.2 వడ్డీ ఇస్తున్నాడు కదా.. అని నమ్మి నట్టెట మునిగారు. ఆ మోసగాడు బోర్డు తిప్పేయడంతో లబోదిబోమంటూ.. ఏనాడో ఖాళీ చేసిన వెళ్లిపోయిన ఇంటి ముందు ఆదివారం ఆందోళనకు దిగారు బాధితులు. వివరాలిచ్చి.. ఎన్టీఆర్ జిల్లా జ.కొండూరు మండలం దుగ్గిరాల పాడుకు చెందిన గుదె రాంబాబు, కృష్ణం రాజులకు చెందిన రాధారామ్ కంపెనీ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు అధిక వడ్డీ ఆశ చూపి రూ.2 వేల కోట్ల వరకు వసూలు చేసింది. గ్రామానికి చెందినవారే రూ.5 కోట్లకు రాంబాబుకు ఇవ్వగా, గ్రామంలోని యువకులకు ఉద్యోగాలి స్తామని కూడా ఆశ చూపాడు. తీరా ఈ ఏడాది ఆగస్టులో అందరికీ కుచ్చుటోపీ పెట్టి బోర్డు రాధారామ్ కంపెనీ తిప్పేసింది. ఈ స్కామ్ బయటకు రావడంతో మూడు నెలలుగా గ్రామస్థులు కంటి మీద కునుకు లేకుండా ఉన్నారు. రాధారామ్ బోర్డు తిప్పేసిన తోడుదొంగలిద్దరూ తాజాగా హైదరాబాద్‌లో పోలీసులకు లొంగిపోయారు.

దీంతో తమ డబ్బులు ఎవరిని అడగాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో ఆదివారం స్వగ్రామంలో రాంబాబు ఇంటి ముందు ఆందోళన చేశారు. గుదె రాంబాబు, అతని తండ్రి నరసింహారావు, మరో పార్టనర్ పెనుమత్స కృష్ణంరాజు తమను నమ్మించి కోట్ల రూపాయలు తీసుకున్నారని బాధితులు వాపోయారు. తమ డబ్బులతో పాటు బంధువుల వద్ద కూడా తీసుకొని రాంబాబుకు ఇచ్చామని చెబుతున్నారు. ప్రభుత్వం చొరవ చూపి తమను ఆదుకోవాలని, లేకుంటే ఆత్మహత్యలే శరణ్యమని కన్నీటి పర్యంతమవుతున్నారు.

ఉత్తరాంధ్రుల తడాఖా చూపిస్తాం

అరసవల్లి,: 'జిల్లాకు చెందిన టీడీపీ సైకిల్ యాత్రికులపై చిత్తూరు జిల్లా పుంగనూరులో వైసీపీ నేతల దాష్టీకం అమానుషం. రాష్ట్రం ఏమైనా వైసీపీ జాగీరా?' అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ ధ్వజమెత్తారు. ఆదివారం శ్రీకాకుళంలోని టీడీపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నుంచి చిత్తూరు వెళ్లాలంటే ప్రత్యేక అనుమతులు కావాలా? అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి ఏమైనా పాస్‌పోర్టు అధికారా? అని నిలదీశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసనగా.. బీసీ సంఘ నాయకులు శాంతియుతంగా సైకిల్ యాత్ర చేపట్టగా.. వారిని అడ్డుకోవడం తగదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మీ అహంకారానికి గుణపాఠం చెబుతు మని.. ఉత్తరాంధ్రుల తడాఖా చూపిస్తా మని హెచ్చరించారు. ఈ అన్యాయం ముఖ్యమంత్రి జగన్‌కు కనిపించలేదా? అని ప్రశ్నించారు. జిల్లావాసులకు అవమానం జరిగినా.. స్పీకర్ తమ్మినేని సీతారాం స్పందించకపోవడం దారుణమన్నారు. 'పెద్దిరెడ్డీ, జగన్‌రెడ్డి గుర్తుంచుకోండి. మీ అహంకారానికి పరాకాష్ట ఈ సంఘటన. ఉత్తరాంధ్ర బీసీల ప్రతినిధిగా చెబుతున్నా. మీకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పడానికి ఉత్తరాంధ్ర బీసీలు, ప్రజలు సిద్ధంగా ఉన్నారు.' అని రవికుమార్ స్పష్టం చేశారు. అలాగే కూన రవి సమక్షంలో బూర్జ మండలం అల్లెన గ్రామానికి చెందిన వైసీపీ నాయ కులు టీడీపీలో చేరారు. మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు టం కాల భారతి, నాయకులు వైకుంఠరావు, యూత్ లీడర్ టి.సాయిబాబు తదితరులను పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరారు. కార్యక్ర మంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు, ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్రధాన విజయరాం, టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, తుడ్లి సర్పంచ్ అంపిలి గణపతిరావు పాల్గొన్నారు.

ద్వారకా తిరుమల చిన వెంకన్న ఆశ్వయుజ మాస బ్రహ్మోత్సవాలు

ద్వారకా తిరుమల చిన వెంకన్న ఆశ్వయుజ మాస బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి 29వ తేదీ వరకు జరగనున్నాయి. 26న స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం, 27న రథోత్సవం, 29న రాత్రి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, పవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

ద్వారకా తిరుమల చిన వెంకన్న ఆశ్వయుజ మాస బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి 29వ తేదీ వరకు జరగనున్నాయి. 26న స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం, 27న రథోత్సవం, 29న రాత్రి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, పవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

ఆంధ్ర ప్రదేశ్ లోని అధికార పార్టీలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్

తెలుగు దేశం అధినేత చంద్రబాబు నాయుడి లేఖలో వైసీపీని అంతగా కలవర పెట్టే అంశాలు ఏమి ఉన్నాయి. అధికార పార్టీ..సీఎం జగన్ ఫ్యామిలికి చెందిన పత్రిక సాక్షి లో చంద్రబాబు లేఖపై స్పందించిన తీరు వైసీపీ నాయకులనే షాక్ కు గురి చేస్తోంది. ఇది అంతా చూస్తుంటే చంద్రబాబు లేఖ కంటే తమ ప్రచారమే ఆయనకు మరింత మేలు చేసి పెట్టేదిలా ఉంది అని ఒక సీనియర్ నేత వ్యాఖ్యానించారు. చంద్రబాబు పేరిట విడుదల అయిన లేఖలో ఏదైనా తప్పు ఉంది అంటే...స్పేహ బ్లాక్, రాజమహేంద్రవరం జైలు నుంచి అనేది తప్ప మిగిలిన అంశాలు అన్ని రొటీన్ రాజకీయ అంశాలే. అధికారికంగా జైలు నుంచి లేఖ విడుదల చేయాలంటే దానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ పార్టీ నాయకులు విడుదల చేసిన లేఖ కు జైలు నుంచి అని ప్రస్తావించటంతో జైలు అధికారులు కూడా వెంటనే రంగంలోకి దిగి...ఒక ప్రకటన విడుదల చేశారు.

ఢిల్లీని కప్పేసిని పొగమంచు

దారుణంగా పడిపోయిన వాయు నాణ్యత

ఢిల్లీ: ఢిల్లీని ఈ ఏడాది కూడా కాలుష్యం పట్టిపీడించనుందా? అంటే అవుననే అంటున్నారు వాతావరణ శాఖ నిపుణులు. ఇవాళ ఉదయాన్నే దేశ రాజధానిని పొగ మంచు కప్పేసింది. దీంతో పబ్లిక్ తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. వాయు నాణ్యత సూచిలో ఢిల్లీ దారుణంగా పడిపోయింది. గాలి నాణ్యత సోమవారం చాలా పేలవమైన కేటగిరీకి పడిపోయిందని ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ సృష్టం చేస్తోంది. ఈ సీజన్ లో ఇంత దారుణమైన పరిస్థితి ఏర్పడటం ఇదే తొలిసారి అంటున్నారు అధికారులు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం జహాంగీర్‌పురి ప్రాంతంలో AQI గరిష్టంగా 349కి చేరుకుంది. వాయు నాణ్యత సూచి 0-50 మధ్య ఉంటే "మంచిది", 51-100 "సంతృప్తికరమైనది", 101-200 "మితమైన", 201-300 "పేలవమైనది", 301-400 "చాలా పేలవమైనది", 401-500 "తీవ్రమైనది"గా పరిగణిస్తారు. 500 కంటే ఎక్కువ "తీవ్రమైన ప్లస్" విభాగంలోకి వస్తుంది. అదివారం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా, ఈ సీజన్‌లో తొలిసారిగా "చాలా పేలవమైన" స్థితికి పడిపోయినట్లు తెలుస్తోంది. ఢిల్లీలో చివరిసారిగా మే 17న వాయు నాణ్యత సూచీ 336 పాయింట్లు నమోదైంది. ఢిల్లీలో గాలి నాణ్యత తగ్గుతోందనే ఆందోళనల మధ్య.. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ రెండో దశలో వివరించిన విధంగా, జాతీయ రాజధాని పరిధిలో 11-పాయింట్ల యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ నేతృత్వంలోని ప్యానెల్ ఇప్పటికే నిర్ణయించింది. ఎక్యూఐ సూచీ విలువ 301వ పాయింట్ ని తాకితే ఎన్‌సీఆర్ ప్రాంతంలో యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రించడానికి ఢిల్లీ ప్రభుత్వం ఇప్పటికే పలు అవేర్ నెస్ కార్యక్రమాలు నిర్వహించింది.

శ్రీశైలం లో వైభవంగా దసరా మహోత్సవాలు

నంద్యాల: శ్రీశైలంలో వైభవంగా దసరా మహోత్సవాలు జరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం ప్రభుత్వం తరుపున మంత్రి గుమ్మనూర్ జయరామ్, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి శ్రీస్వామి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. కాగా శ్రీభ్రమరాంబికాదేవి సిద్ధిదాయిని అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అశ్వవాహనంపై ఆశినులై అది దంపతులు పూజలందుకొంటున్నారు. రాత్రి క్షేత్ర పురవీధుల్లో శ్రీస్వామి అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుంది.

కాగా కర్నూలు జిల్లా, దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవం మంగళవారం జరిగింది. అయితే ఈ ఉత్సవంలో కర్రల సమరంలో హింసను నివారించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులు దేవరగట్టుకు కర్రలు తీసుకెళ్లకుండా ఆలయం చుట్టు పక్కల చెక్ పాస్టులు ఏర్పాటు చేశారు. వెయ్యి మంది పోలీసులతో భద్రత కట్టుదిట్టం చేశారు. ఆలయ పరిధిలో నైట్ విజన్ సీసీ కెమెరాలు, ఎల్ఈడీ లైట్లు, డ్రోన్స్, వీడియో కెమెరాలతో నిఘా పెట్టినట్లు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ తెలిపారు.

బీజేపీలో చిచ్చు రాజేసిన మెదటి విడత అభ్యర్థుల లిస్ట్

బీజేపీలో తొలి విడత అభ్యర్థుల జాబితా చిచ్చు రాజేసింది. దీంతో కొంతమంది నేతలు టిక్కెట్ ఆశించి.. రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీకి రాజినామా చేశారు. ముథోల్ టికెట్ దక్కకపోవటంతో నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవికి రమాదేవి రాజినామా చేశారు. కన్న తల్లి లాంటి పార్టీ తనకు అన్యాయం చేసిందని బోరున విలపించారు. అలాగే పటాన్‌చెరు టికెట్‌ను నందీశ్వర్ గౌడ్‌కు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న 8 మంది మండల, డివిజన్ బీజేపీ అధ్యక్షులు.. పటాన్‌చెరు అభ్యర్థిపై పునరాలోచన చేసుకోవాలని పార్టీ నాయకత్వానికి అల్టిమేటం ఇచ్చారు.

బీజేపీ సీనియర్ నేత, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తన పేరు మెదట లిస్టులో లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని కలసి తన ఆవేదనను వ్యక్తపరిచారు. మరోవైపు బీజేపీకి కృష్ణ చేసిన మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి తన రాజినామా లేఖను కిషన్ రెడ్డికి పంపారు.

నకిలీ ఐడీ కార్డులతో వీఐపీ టికెట్.. దర్శనం

తిరుమల: ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారినంటూ ఓ సాఫ్టవేర్ ఉద్యోగి టీటీడీని మోసగించాడు. నకిలీ గుర్తింపుకార్డులతో ఓ వీఐపీ బ్రేక్ దర్శన టికెట్‌తోపాటు గరుడ వాహనసేవకు వీఐపీ బ్యాడ్జీని పొంది.. చివరికి పోలీసులకు దొరికిపోయాడు. అదనపు ఎస్పీ విమలకుమారి ఆదివారం సాయంత్రం ఈ కేసు వివరాలను మీడియాకు తెలిపారు. విజయవాడకు చెందిన వేదాంతం శ్రీనివాస భరత్ భూషణ్ అనే వ్యక్తి సాఫ్టవేర్ ఉద్యోగి. అయితే ఇన్‌కమ్‌ట్యాక్స్ విభాగం జాయింట్ కమిషనర్, డైరెక్టర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంటూ నకిలీ గుర్తింపుకార్డులతో ఈనెల 19వ తేదీన వీఐపీ బ్రేక్ దర్శనానికి నమోదు చేసుకుని టికెట్ పొందాడు. అలాగే బ్రహ్మోత్సవాల గరుడవాహన సేవకు కూడా వీఐపీ బ్యాడ్జిని పొందాడు. అయితే జాయింట్ కమిషనర్, డైరెక్టర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంటూ గుర్తింపు కార్డులు ఉండటంతో అధికారులకు అనుమానం వచ్చి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన తిరుమల టూటౌన్ పోలీసులు శ్రీనివాసను ఆదివారం అరెస్టు చేశారు. నిందితుడిపై రెండు కేసులు నమోదు చేసి.. రిమాండ్‌కు పంపామని ఎఎస్పీ విమలకుమారి తెలిపారు.

(మొదటి పేజీ తరువాయిలు)

చెన్నై టూ సింగపూర్.. వయా వైజాగ్!

అపరిమితమైన అన్ని సౌకర్యాలుంటాయన్న కారణంతో ఈ సర్వీస్‌ను విశాఖ మీదుగా నడపాలని భావించినట్టు లిబ్టీరల్ క్రూయిజ్ ప్రకటించడం విశేషం.

భారత్-శ్రీలంక-మాల్దీవులకు మరో సర్వీసు :

జీఎంఎస్-2023లో జరిగిన మరో ఒప్పందంలో సుమారు 1,200 కోట్ల రూపాయల పెట్టుబడితో భారత్-శ్రీలంక మాల్దీవుల మధ్య మరో లగ్జరీ క్రూయిజ్ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభం అయ్యాయి. ఈ సర్వీసును కూడా లిబ్టీరల్ సంస్థనే అందివ్వనుంది. వీలైనంత త్వరగా ఈ సర్వీసు కూడా విశాఖ మీదుగా ప్రారంభించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నట్టు సంస్థ ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్‌ల ద్వారా సుమారు 3 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నట్టు ఒప్పంద సంస్థ తెలిపింది.

ఒక్కొక్క క్రూయిజ్‌లో 10 అంతస్తులు :

విశాఖ నుంచి చెన్నైకు గతంలో అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ నిర్మాణం కాక మునుపే ప్రముఖ క్రూయిజ్ షిప్ సంస్థ కార్నెలియా 11 అంతస్తులు ఉన్న విలాసవంతమైన క్రూయిజ్‌లను నడిపింది. అప్పట్లో వాటికి విపరీతమైన గిరాకీ ఉండేది. టెర్మినల్ లేకపోవడంతో పార్కింగ్‌తో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న కార్నెలియా తన గమ్యస్థానాలను మార్చుకుంది. దీంతో ప్రస్తుతం వస్తుందని ఆశిస్తున్న లిబ్టీరల్ సంస్థ నిర్వహించనున్న క్రూయిజ్ షిప్ 10 అంతస్తుల మేర ఉండనుంది. వీటిలో 1,200 నుంచి 1,500 మంది వరకూ ప్రయాణించవచ్చు. ఫుడ్ కోర్టులు, మల్టీ కుజైన్ రెస్టారెంట్లు, విలాసవంతమైన బార్లు, ఆహ్లాదాన్ని పంచే స్పా, గొప్ప సౌండ్ సిస్టమ్స్ ఉన్న థియేటర్, అంతకుమించిన నైట్ క్లబ్, స్విమ్మింగ్ పూల్స్, ఫిట్‌నెస్ సెంటర్, కిడ్స్ ప్లే సెంటర్‌లు ఒకటేమిటి స్వర్గం అంతా అక్కడే ఉండబోతోందట. ఇవన్నీ ఒప్పందాల స్థాయి దాటి సేవలు ప్రారంభం అయితే మాత్రం విశాఖ ప్రతిష్ఠ మరోసారి అంతర్జాతీయ పటాలపై మారుమ్రోగుతుంది.

ఇంద్రకీలాద్రిపై రాజేశ్వరి దేవిగా దుర్గమ్మ

రోజుకో అవతారంలో అలంకరిస్తూ చెడుపై మంచి సాధించిన గుర్తుగా పదో రోజున విజయదశమి లేదా దసరాగా జరుపుకుంటాం.

రాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు ఎడమ చేతిలో చెరకుగడ, కుడి చేతితో భక్తులకు అభయాన్ని ఇస్తూ భక్తులను అనుగ్రహిస్తుంది. దుష్టులను, లోక కంటకులను శిక్షించడానికి అంకుశం, పాశం ధరించి దర్శనం ఇస్తుంది. ప్రశాంతమైన చిరునవ్వు, చల్లని చూపుతో భక్తులను అనుగ్రహిస్తుంది రాజేశ్వరి దేవి. చెరకు రసం అత్మజ్ఞానాన్ని సూచిస్తుంది.

సమున్నతమైన దైవిక శక్తికి ఈమె ప్రతీక. తనను పూజించిన భక్తులు చేపట్టిన ప్రతి పనిలో విజయాన్ని సాధించే నేర్పును ఇస్తుంది. రాజరాజేశ్వరి అవతారంలోని అమ్మవారిని పూజించడంతో పాటు లలితా సహస్రనామ పారాయణం చేసి అమ్మవారికి కుంకుమార్చన చేసి అమ్మవారికి ఇష్టమైన సేమ్యా పాయసం, కొబ్బరి పాయసం, కొబ్బరన్నం, పరమాన్నం నైవేద్యంగా సమర్పించి ప్రసాదంగా పంచి పెట్టాలి. ఇలా చేయడం వలన శుభ ఫలితాలు పొందుతారు.

పఠించాల్సిన శ్లోకం :

అంబా రౌద్రిణి భద్రకాళి బగలా జ్వాలాముఖీ వైష్ణవీ, బ్రహ్మాణీ త్రిపురాంతకీ సురనుతా దేదీప్యమానోజ్జ్వలా, చాముండా త్రితరక్షపోషజననీ దాక్షాయణీ పల్లవీ చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ" అని పఠించాలి.

క్రికెట్ దిగ్గజం బిషన్ సింగ్ బేడీ ఇకలేరు

2004లో సీకే నాయుడు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. లెజెండరీ స్పిన్నర్ మృతి పట్ల పలువురు క్రికెటర్లు, ప్రముఖులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

చంద్రబాబు లేఖతో వైసీపీ నేతల్లో అలజడి

తెలిపారు. తాను జైల్లో లేనప్పుడు ప్రజలు గుండెల్లో ఉన్నా తెలుగు ప్రజలకు దసరా శుభాకాంక్షలు చెబుతూ రాజమండ్రి జైలు నుంచి ఆదివారం చంద్రబాబు నాయుడి లేఖ విడుదల చేశారు. అటు లేఖపై స్పందించిన రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారులు అలాంటి లేఖ ఏదీ చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల చేయలేదని స్పష్టంచేయడంతో దీనిపై వివాదం నెలకొంది. చంద్రబాబు నాయుడి పేరుతో నారా లోకేశ్ ఈ ఫేక్ లేఖను విడుదల చేశారంటూ వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ లేఖపై విచారణ జరిపిస్తామని ఏపీ డీజీపీ ప్రకటించడం ఆసక్తికరంగా మారింది.

లోకేష్‌తో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా సూరరాజు భేటీ!

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి నారా లోకేష్ బాబుతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా సూరరాజు బేటి అయి పలు విషయాలపై చర్చించారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో రిమాండ్‌లో ఉండగా మొదటసారి గంటా సూరరాజు లోకేష్ బాబుతో బేటి అయ్యారు. బాబు త్వరలో నిర్దోషిగా బయటకు వస్తారని, జనసేన, టిడిపి సారథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, రానున్న రోజుల్లో మంచిరోజులు వస్తాయని లోకేష్ అన్నారని చెప్పారు. త్వరలో మా అమ్మగారు నారా భువనేశ్వరి న్యాయం కోసం యాత్ర ద్వారా ప్రజల ముందుకు వస్తారని, చంద్రబాబు అరెస్ట్ తర్వాత ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఆదుకుంటారని లోకేష్ చెప్పారని అన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అనుక్షణం ప్రజలతో మమేకమై ఉండాలని, సైకో వైకాపా ప్రభుత్వం చేస్తున్న తుగ్లక్ ఎత్తుగడలను ప్రజలకు వివరించాలని చెప్పారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేంతంత వరకు అహర్నిశలు కష్టపడి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిచేందుకు ప్రణాళిక రూపొందించి కేడర్ ను సమాయత్తం చేయాలని లోకేష్ సూచించారని గంటా సూరరాజు తెలియజేసారు.

ఘనంగా శ్రీ గౌరి పరమేశ్వరికి అభిషేకాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శ్రీ గౌరి పంచాయతన దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం పొందూరు గౌరి ప్రశాంత్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు అంపాలు గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు మూల విరాట్ కు అభిషేకాలు నిర్వహించి అమ్మవారి నిజరూప దర్శనం భక్తులకు కల్పించారు. భారీ అన్న సమారాధన, ప్రదక్షిణ పూర్వక రథోత్సవం ఆలయ మండపంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు ..కార్యదర్శి బుద్ధ రమణాజి ..కోశాధికారి కర్రిశివనూరి నారాయణ ..ఎ.ఎన్.ఆర్ .నర్సింగరావు ..పెంటకోట బాలకృష్ణ.. పెంటకోట ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వర ఆలయంలో ఘనంగా అమ్మవారి పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దసరా నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సోమవారం. అమ్మవారికి మంగళ వాయిద్యాలతో బేడాసేవ ఆలయ బేడ మండపంలో ఘనంగా జరిగింది, శ్రీవాసవి మాత భక్తులుకి నిజరూప దర్శనం శ్రీకన్యకా పరమేశ్వరి దేవి.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి. కొరుపోలు జగదీశ్వరరావు. కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి అమ్మవారిని దర్శించిన పీతల గోవింద్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో శివాజీ యూత్ అసోసియేషన్ ,శివాజి పాలెం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి అమ్మవారిని దర్శించిన పీతల గోవింద్, అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అలాగే కమిటీ సభ్యులు, పూజలు పాల్గొన్నారు.

ఎనిమిది అంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం.. ఇద్దరి మృతి

ముంబయి: మహారాష్ట్రలోని ముంబయి నగరం బొరివలి ప్రాంతంలోని ఎనిమిది అంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మహావీర్ నగర్ ప్రాంతంలోని ఓ భవనంలో మొదటి అంతస్తులోని ఫ్లాట్‌లో మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో మంటలు చెలరేగి విద్యుత్ వైరింగ్, ఇన్‌స్టాలేషన్‌లకు వ్యాపించినట్టు పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, ముగ్గురికి గాయాలైనట్టు పురపాలక శాఖ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది నాలుగు ఫైరింజన్లను తరలించి మంటలను అదుపు చేస్తున్నారని తెలిపారు. భవనంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో క్షతగాత్రులను బొరివలిలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

భాజపాకు సినీనటి గౌతమి రాజీనామా

చెన్నై: సినీ నటి గౌతమి భాజపాకు రాజీనామా చేశారు. పార్టీతో తన పాతికేళ్ల అనుబంధానికి ముగింపు పలుకుతున్నట్లు ప్రకటించారు. పార్టీ నుంచి తనకు ఎటువంటి సహకారం లభించడం లేదని, పైగా ఆర్థిక లావాదేవీల విషయంలో తనను మోసం చేసిన ఓ వ్యక్తికి కొంతమంది సీనియర్లు అండగా నిలిచినట్లు ఆమె ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్) వేదికగా ఓ ప్రకటన పోస్టు చేశారు. 2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ ఇస్తానని హామీ ఇచ్చి చివరి నిమిషంలో మొండిచెయ్యి చూపించారని కూడా గౌతమి తన రాజీనామా లేఖలో ప్రస్తావించారు. ఇదిలా ఉండగా, స్థిరాస్తుల విషయంలో అళగప్పన్ అనే వ్యక్తి తనను మోసం చేశారంటూ గత సెప్టెంబరులో పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

'దాదాపు 20ఏళ్ల క్రితం నా పరిస్థితులను ఆసరాగా చేసుకొని అళగప్పన్ అనే వ్యక్తి నమ్మిన బంటులా చేరాడు. అయితే డబ్బు, స్థిరాస్తులకు సంబంధించిన డాక్యుమెంటల్ విషయంలో అతడు నన్ను మోసం చేసినట్లు గుర్తించా. అతడిపై ఫిర్యాదు చేయగా కేసులు నమోదయ్యాయి. అప్పటి నుంచి 40 రోజులు గడిచినా అతడు తప్పించుకు తిరిగేలా పార్టీలోని కొంతమంది సీనియర్ నేతలు సాయం చేస్తున్నారు' అని గౌతమి ఆరోపించారు.2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాజపాళయం నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి బాధ్యతలను తనకు అప్పగించారని, అక్కడి నుంచి పోటీకి అవకాశం ఇస్తామని కూడా పార్టీ నాయకులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. దీంతో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేశానని కానీ, చివరి నిమిషంలో టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. అయినప్పటికీ పార్టీ పట్ల నిబద్ధతను నిలబెట్టుకున్నట్లు చెప్పారు.

దేశ నిర్మాణంలో తనవంతు సహకారంగా 25 ఏళ్ల క్రితం భాజపాలో చేరినట్లు గౌతమి పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితంలో సవాళ్లు ఎదురైనప్పటికీ పార్టీకే కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఇలా 25 ఏళ్లపాటు సేవ చేసినా పార్టీ నుంచి తనకు మద్దతు లభించడంలేదని గౌతమి వాపోయారు. నిరాశతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. తనకు న్యాయం చేస్తారని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, పోలీసు, న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందన్నారు. ఒక ఒంటరి మహిళగా, సింగిల్ పేరెంట్‌గా తన కోసం, తన కుమార్తె కోసం పోరాడుతున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా, విశాఖపట్నంలో చదువుకుంటూ సినీ నటిగా ప్రవేశించి తనదైన నటనతో అలరించిన నటి గౌతమి. 'దయామయుడు' సినిమాతో సినీ రంగప్రవేశం చేశారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ చిత్రాల్లో ఆమె నటించారు. ఇటీవల విడుదలైన తెలుగు వెబ్‌సిరీస్ 'కుమారి శ్రీమతి'లో నిత్యామేనన్‌కు తల్లిగా నటించారు.

వీధి కుక్కల దాడిలో గాయపడి వ్యాపారవేత్త పరాగ్ దేశాయ్ కన్నుమూత

దిల్లీ: ప్రముఖ వ్యాపారవేత్త, వాఘ్ బక్రీ టీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరాగ్ దేశాయ్ (49) కన్నుమూశారు. మెదడులో రక్తస్రావం వల్ల ఆయన మరణించినట్లు కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. గతవారం ఆయన ఇంటికి సమీపంలో కింద పడడంతో తలకు గాయమైనట్లు సన్నిహితులు తెలిపారు. వెంటనే ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించినట్లు చెప్పారు. ఆ సమయంలోనే మెదడులో రక్తస్రావం వల్ల తుదిశ్వాస విడిచినట్లు వెల్లడించారు.

ఇంటికి సమీపంలో వీధి కుక్కలు దాడి చేయడంతోనే పరాగ్ దేశాయ్ కింద పడ్డట్లు సన్నిహిత వర్గాలను ఉటంకిస్తూ కొన్ని జాతీయ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. దాడి విషయం భర్తతో సిబ్బంది నుంచి కుటుంబ సభ్యులు తెలుసుకొని ఆయన్ని ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నాయి. పరాగ్ దేశాయ్ మృతిపట్ల కాంగ్రెస్ ఎంపీ శక్తిసిన్హా గోహిల్ విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

వాఘ్ బక్రీ టీ గ్రూప్ ఇద్దరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లలో పరాగ్ దేశాయ్ ఒకరు. కంపెనీని ఈ-కామర్స్‌లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. కంపెనీ సేల్స్, మార్కెటింగ్, ఎక్స్‌పోర్ట్ విభాగాల కార్యకలాపాలను పరాగ్ పర్యవేక్షించేవారు. ఆయన అమెరికాలో ఎంబీఏ పూర్తి చేశారు. వాఘ్ బక్రీ గ్రూప్‌ను 1892లో నరన్‌దాస్ దేశాయ్ ప్రారంభించారు. ఈ కంపెనీ ప్రస్తుత టర్నోవర్ రూ.2,000 కోట్లు. దేశ వ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఈ కంపెనీ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

SSN BAKERY

మెయిన్‌రోడ్డు, మద్దిలపాలెం. విశాఖపట్నం.

ఫోన్ నెం. 9848210323

దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు

దసరా మరియు దీపావళి పండుగలకు కావలసిన వివిధ రకముల ఆంధ్రా పిండివంటలు, బెంగాలీ మిఠాయిలు, స్వచ్ఛమైన నేతి మిఠాయిల కొరకు సంప్రదించండి.

కాజూ బర్ఫీ...	1. కిలో.... రూ. 800/-
మోతిచూర్ లడ్డూ	1. కిలో.... రూ. 280/-
పాల కోవాతో తయారు చేసిన మిఠాయి	1. కిలో.... రూ. 440/-
బేసన్ లడ్డూ	1. కిలో.... రూ. 280/-
సమ్‌కీన్ (కారం మిక్చర్లు)	1. కిలో.... రూ. 250/-

సందర్శించండి... నాణ్యతను పరిశీలించండి... కొనుగోలు చేయండి.. మాతో సంప్రదించు నెంబర్లు

ఫోన్ నెం. 9848210323, 8341676714

బర్త్‌డే కేక్, వెడ్డింగ్ డే కేక్, కచౌడి, సమోసా, పైన పేర్కొనబడిన వాటికి మా దుకాణం రుచి, నాణ్యతలోను ప్రఖ్యాతగాంచినది.

22వ వార్డులో అన్నసమారాధన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో బలరాం నగరలో దేవి నవరాత్రుల భాగంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, 22వ వార్డ్ ఇంచార్జ్ పీతల గోవింద్ విచ్చేసి భక్తులకు ప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ సూరి బాబు, రాజు, గొంప గణేష్, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

భద్రకాళి అవతారంలో కామాక్షి అమ్మవారు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణం లోని గవరపాలెంలో కొలువైన శ్రీ కామాక్షి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సోమవారం ఆలయ మండపం లో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి డ్రై ఫ్రూట్స్ తో అలంకరణ చేశారు. అమ్మవారు భక్తులకు భద్రకాళి దేవిగా అలంకరణలో దర్శనమిచ్చారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా మహిళలు ఇంటి వద్ద తయారుచేసిన వివిధరకాల పిండి వంటలు అమ్మవారికి సొరెంగ సమర్పిస్తారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఛైర్మన్ కోటిపల్లి శ్రీను, విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు ముత్తుర్తి గంగారావు, వైస్ ఛైర్మన్ కొంక్యాణ సతీష్, కోశాధికారి తణుకు రవి, పట్టణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజబాబు, కార్యదర్శి కొమ్మోజు రాజు, కోశాధికారి పిన్నాడ వెంకట నర్సింహ ఆచారి పెదబాబు, కుమార్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676